KANCHARLA
# మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

మంగళవారం 14 - 04 - 2026 పేజీలు : 16





## చెస్ట్ ఆసుపత్రిలో
# ఎండో బ్రాంకియల్ అల్ట్రా సౌండ్ మెషీన్ ప్రారంభం

- ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్
- ప్రజా ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం
- వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు
- వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి కాకినాడ, అనంతపురంలో క్యాన్సర్ సెంటర్ల పూర్తి

**విశాఖ సిటీ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రాష్ట్రంలో వైద్య రంగం గత రెండేళ్లలో అద్భుతమైన వృద్ధిని సాధించిందని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నా రు. ఆదివారం విశాఖపట్నం లోని చెస్ట్ అండ్ కమ్యూనికబుల్ డిసీజెస్ ఆసుపత్రిలో ఎండో బ్రాంకియల్ అల్ట్రా సౌండ్ మెషీన్ తో వాటర్ ఫౌంటెన్ ల తో పాటు పలు అభివృద్ధి కార్యక్ర మాలను జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఈ అల్ట్రా సౌండ్ మిషన్ మొదటిదని,దీనివల్ల ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుం దన్నారు. గడిచిన రెండేళ్లలో ఆసుపత్రుల్లో ఓపి, మరి యు ఐపి సేవలు గణనీయంగా పెరిగాయన్నారు. ఈ చెస్ట్ ఆసుపత్రిలో 2023లో 35,000 గా ఉన్న ఓపి సేవలు 2025 నాటికి 45,000కు చేరుకున్నాయని, మేజర్ సర్జరీల సంఖ్య 359 నుండి 649కి పెరగడం డాక్టర్లు ,సిబ్బంది అంకిత భావానికి నిదర్శనమని అన్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నామని, కర్నూ లు, విశాఖపట్నం, కడప, గుంటూరు లలో అత్యాధునిక క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిం దని, వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి కాకినాడ,

9వ పేజీలో

## పోషణ పక్వాడ ను
# మహిళలు వినియోగించుకోవాలి



**గాజువాక , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పుట్టబోయే పిల్లలకు, తల్లులకు, బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు పై అవగాహన కలిపించడమే పోషణ పక్వాడ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు.. ఈనెల తొమ్మిదో తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రాజెక్ట్ సి డి పి ఓ, డి నీలవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా గోల్డెన్ విండో (1000రోజులు ), పోషిత్ భారత్, ప్రారంభ విద్య వంటి ముఖ్య అంశాలపై సూచనలు, సలహాలు తెలియజేశారు. పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీలు ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎటువంటి ఆహారాన్ని తీసుకోవాలి అలాగే పుట్టిన తర్వాత బాలింతలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ప్రతి అంగన్వాడి కేంద్రంలోనూ వారి పరిధిలో ఉన్న వారికి ప్రత్యేక అవగాహన కల్పించవలసిన అవసరం అంగన్వాడీలపై ఉందని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టిక ఆహారాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందజేస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమాలు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనపై అవగాహన కల్పించాలి : కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్



**విశాఖ సిటీ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** జనగణన-2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన విధానంపై జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాల వారికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ తొలిసారిగా ప్రజలే స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే ఈ వినూత్న అవకాశాన్ని ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30, 2026 వరకు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల పౌరులు నిర్ణీత గడువులోగా https://se.census.gov.in అనే పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున 15 రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కార్మికులను భాగస్వాములను చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది రోజుకు కనీసం 10 నుంచి 20 మంది ఈ స్వీయ గణనలో చేదోడువాదోడుగా నిలవాలని ఆయన సూచించారు.?అలాగే సమాజంలోని ప్రముఖ వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అయితే, ఈ స్వీయ గణన ప్రక్రియ పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరిపైనా ఎటువంటి ఒత్తిడి లేదా బలవంతం చేయరాదని ఆయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు ఆధారమైన ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ విజ్ఞప్తి చేశారు.

# చింతపల్లి ముత్యాలమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు

## - 400 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు : ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా



**చింతపల్లి , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మన్యం వాసుల ఆరాధ్య దైవమైన చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా తెలిపారు. సోమవారం స్థానిక సీఐ వినోద్‌బాబుతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 400 మంది పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని,ఉత్సవాలను తిలకించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జాతర సందర్భంగా రద్దీని నియంత్రించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మూడు డ్రోన్ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించనున్నట్లు ఏఎస్పీ తెలిపారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామని, ముఖ్యంగా రద్దీని ఆసరాగా చేసుకుని చైన్‌స్నాచింగ్‌లకు (గొలుసు దొంగతనాలకు) పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అనుమాన స్పదంగా సంచరించే వారిపై పోలీసుల కు సమాచారం అందించాలని కోరారు. యువత బైక్ రేసింగ్‌లకు పాల్పడినా, శబ్ద కాలుష్యం కలిగించే సైలెన్సర్లను వినియోగించినా అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, పట్టుబడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల వాహనాల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామని, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు తదితర వాహనాలను ఆయా నిర్దేశిత ప్రదేశాల్లోనే నిలపాలని ఆయన సూచించారు. భక్తుల సౌకర్యార్థం మరియు తక్షణ సాయం కోసం ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌ను సైతం అందుబాటులోకి తెచ్చామన్నారు. రద్దీలో భక్తులు అప్రమత్తంగా ఉండేలా ఎప్పటికప్పుడు మైకుల ద్వారా తగిన జాగ్రత్తలు, సూచనలు జారీ చేస్తామని తెలిపారు. జాతర ప్రశాంతంగా ముగిసేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఏఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# బాధ్యతయుతంగా ప్రజలకు సేవలు అందించాలి : ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పలాస నియోజకవర్గంలోని గ్రామాల్లో సర్పంచుల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో, పాలనలో ఎటువంటి జాప్యం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశించారు. సోమవారం నియోజకవర్గ అధికారులతో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ, ప్రజా ప్రతినిధులు లేని సమ యంలో అధికారుల బాధ్యత మరింత పెరుగుతుందని గుర్తు చేశారు. ముఖ్యంగా వేసవి దృష్ట్యా గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిం చకూడదని, వీధి దీపాలు, మురుగు నీటి కాలువల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే వినతులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు.

## వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ పంపిణి



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 :** సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డా॥ఎన్. ప్రభాకర రెడ్డి వద్దకు వచ్చిన నలుగురు దివ్యాంగులు తమ గోడు వెళ్ళబోసుకుంటూ తమకు మూడు చక్రాల సైకిళ్లను ఇప్పించాలని విన్నవించారు. వారి పరిస్థితికి విని చలించిన జిల్లా కలెక్టర్ దివ్యాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది రమణను పిలిచి వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లను ఇవ్వాలని ఆదేశించారు..కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది వెంటనే నలుగురు దివ్యాంగులకు అయన చేతుల మీదుగా మూడు చక్రాల సైకిళ్ళను అందజేశారు. ప్రభుత్వం తరపున వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని, అండగా ఉంటామని అయన హామీ ఇచ్చారు. బుగత కిషోర్ (34), పార్వతీపురం.కొప్పల సాహిత్ (8)కొమరాడ, బాదం శంకరరావు (47) పార్వతీపురం, సవర సోమయ్య (30) సీతంపేట.మూడు చక్రల సైకిల్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## పంచకుండీయ మహాయజ్ఞానికి ఘనంగా శుభారంభం



**ఇచ్ఛాపురం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రాంతం, గంజాం జిల్లా, పాత్రపూర్ బ్లాక్, సామంతియపల్లి పంచాయతీ బోనసోలా గ్రామంలో మే 3వ తారీఖు నుండి 6వ తారీఖు వరకు జరగనున్న పంచకుండీయ మహాయజ్ఞం మరియు భజగోవింద సంకీర్తన కార్యక్రమానికి శుభముహూర్త సమయంలో బోనసోలా గ్రామస్థులు మరియు వేదపండితుల ఆధ్వర్యంలో శుభారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఐదు లేదా ఏడు సంవత్సరాలకు ఒకసారి గ్రామంలో ఐదురోజుల పాటు జరగనున్న ఈ యజ్ఞకార్యక్రమంలో గ్రామసుభిక్షం కొరకు 72ప్రహరాల నామయజ్ఞం నిర్వహించి, గ్రామశాంతి సమృద్ధి కొరకు హోమయజ్ఞం, నామయజ్ఞం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సీమాంత ప్రాంతాల్లో పూర్వీకుల కాలం నుంచే హరినామ సంకీర్తనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, తెలుగు భాష మాట్లాడే ప్రజలు నివసించే గ్రామాల్లో సాయంత్రం వేళ గ్రామంలోని భక్తులు పెద్దసంఖ్యలో ఒకచోట చేరి హరినామ సంకీర్తన చేస్తూ గ్రామ పరిసరాల్లో భజన చేస్తూ తిరిగే సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు.

## రాముడి పేరిట కూటమి రాజకీయాలు

**విజయనగరం ,ఏప్రిల్ 13 (మనసులో మాట) :** రామతీర్థంలో రాముని విగ్రహ నిమజ్జనం కూటమి రాజకీయ కుట్రని వైసీపీ జిల్లా అధ్యక్షుడు,జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆరోపించారు. వైసీపీ పై బురద జల్లేందుకే అట్టహాస నిమజ్జనం ఏర్పాటు చేశారని ఆయన ధ్వజమెత్తారు. రాముని విగ్రహం శిరస్సును ధ్వంసం చేసిన నిందితుడికి 5 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన విషయం బుద్ధి కూటమి ప్రభుత్వానిదని ఆయన అన్నారు. ఆలయ పునర్నిర్మాణం చేసిన ఘనత నాటి వైసీపీ ప్రభుత్వానిదని పేర్కొన్నారు.

## సుజల స్రవంతి పథక నిర్వాసితులకు
## నష్టపరిహారం చెల్లించాలి..రైతులకు న్యాయం చేయాలి : రైతు సంఘం నేతలు

**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలో భూములు కోల్పోయిన రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉత్తరాంధ్ర సుజల స్రవంతినిర్వాసితుల రైతులుకు 2013 ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి గారికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా మూలపేట గ్రామం తుమ్మపాల రెవెన్యూ పంచాయతీ సత్యనారాయణ పురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ గంగాలమ్మ సన్నిధిలో ఈరోజు పూజ చేసి అమ్మవారి సన్నిధిలో పీఎం కిసాన్ జిల్లా కన్వీనర్ రైతు నాయ కులు పిలా మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలు గు సంవత్సరాలు క్రితం సుజల స్రవంతి భూసేకలు చేసి ఉన్నప్పటికీ భూసేకరణ నష్టపరిహారం మంజూరు చేయలేదని భూసేకరణ నోటీసు ఇచ్చిన రెండు సంవత్సరాల లోపు నష్టపరిహారం 2013 చట్టం ప్రకారం రైతులకు ఒకటికి నాలుగు రెట్లు మార్కెట్ ధర ఆధారంగా అందజేయాలన్నారు. నేటి వరకు ఎటువంటి చెల్లింపులు చేయలేదని రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతు చట్టం 2013 చట్ట ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని ఇచ్చేలాగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నో వందల సంవత్సరాల నుంచి భూములు



నమ్ముకున్న వారసత్వము రైతులకు ఆధారం కోల్పోతున్న జీవన ఆధారం కోల్పోయి వ్యవసాయపరమైన జీవన వైవిధ్యం కోల్పోతున్నామని ఇబ్బందులు గురి అవుతారని భూమిని మళ్లీ వాళ్లు కోల్పోయిన తర్వాత తిరిగి సంపాదించడం చాలా కష్టమన్నారు. ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ ఒకటికి నాలుగు రెట్లు చట్టం ప్రకారం నష్ట పరిహారం అందజేయాలని అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే గారు సీఎం దృష్టిలో తీసుకెళ్లి నష్టపరిహారం వచ్చేలా పోలవరం ప్రాజెక్టుకు అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం దృష్టిలోకి తీసుకెళ్లాలని చర్యలు చేపట్టాలని అదే విధంగా ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టేందుకే ఈ యొక్క నిర్వాసిత రైతుల ఉత్తరాల ఉద్యమశీ చేపట్టమన్నారు. ఉత్తరాలను పూజలో పెట్టి ఆ తర్వాత ఉత్తరాలను పోస్ట్ ఆఫీస్ లో ద్వారా సీఎం ఆఫీస్ వెలగపూడి అమరావతికి సీఎం కార్యాలయ చిరునామాకు ఈ పోస్ట్ కార్డు ఉద్యమం చేస్తున్నట్లుగా నిర్వాసితుల రైతులు చేపట్టారు అన్నారు. ఉటా శ్రీనివాస్, శిరసుపల్లి రామకృష్ణ, పీలా గంగా నాగేశ్వరరావు పిలా ఉమామహేశ్వరరావు, కరాటే శ్రీను, చదరం పృథ్వి, రాపేటి సూకినాయుడు, పీలా అనీఫ్, ఈగల వెంకటరమణ మూలపేట మహిళా రైతులు పాల్గొన్నారు.

### జె.డి.పేట మోదకొండమ్మ ఆలయానికి 25, వేలు విరాళం



**వి మాడుగుల , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మాడుగుల.మండలం మాడుగులకు చెందిన జిల్లా ఐ.వి.ఎఫ్ ఆర్యవైశ్య అధ్యక్షులు శ్రీనాథ శ్రీనివాసరావు 25 వేల రూపాయలు విరాళాన్ని జేడీపేట మాజీ సర్పంచ్ కొసిరెడ్డి కృష్ణమూర్తికి సోమవారం ఉదయం అందించారు. సుమారు 50 లక్షలతో శ్రీ మోద కొండమ్మ ఆలయాన్ని నిర్మిస్తున్నామని దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని కృష్ణమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ స్కూల్ కమిటీ చైర్మన్.కోడతల మహేశ్వరరావు పాల్గొన్నారు.

## తావరం చెరువు అభివృద్ధి పనులకు
## ఘన ప్రారంభం..ప్రజలకు ఉపాధి, రైతులకు నీటి భరోసా

**మాకవరపాలెం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలం తావరం రెవెన్యూ పరిధిలో 54 ఎకరాల విస్తీర్ణం గల చెరువు అభివృద్ధి పనులను టిడిపి సీనియర్ నాయకుడు కోసూరు శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపర్చే లక్ష్యంతో ఈ పనులను చేపట్టడం విశేషంగా నిలిచింది. చెరువులో పేరుకుపోయిన మట్టిని తొలగించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, చెరువు బండలను బలపర చడం వంటి పనులు చేపట్టడంతో వర్షపు నీటిని సమర్థవంతంగా నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడనుంది. దీని వల్ల భూగర్భ జలాలు పెరిగి, పరిసర ప్రాంతాల బావులు, బోర్లు నీటితో నిండే అవకాశముం దని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ఈ సందర్భంగా కోసూరు శ్రీను మాట్లాడుతూ "ప్రజలకు ఉపాధి -- రైతులకు నీరు" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం శాశ్వత ప్రయోజనం కలిగించే పనులను నిరంతరం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కర్రీ సురేష్ కూడా పాల్గొని పనులకు మద్దతు తెలిపారు. టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధికి ఈ పనులు కీలకంగా మారనున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు. ఆనందమయ జీవితాలకు దూరం కావద్దు

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** జీవితం ఆనందమయంగా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కురుపాం ఎస్.ఐ, పి.నారాయణ రావు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు సోమవారం గోటివాడ గ్రామంలో పలు అంశాలపై గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు,మొబైల్ వాడకం,రహదారిపై ప్రమాదాలకు కారణాలు వివరిస్తూ అత్యంత జాగ్రత్త గా ఉండాలని వివరించారు. మాదక ద్రవ్యాల వలన కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, కుటుంబాలపై పడే ప్రభావం, ముఖ్యంగా యువత భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో విపులంగా వివరించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అలాగే సైబర్ సెక్యూరిటీపై పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఉపయోగంలో జాగ్రత్తలు తీసుకోవడం, ఓ టి పి,లు ,ఎ టి ఎమ్ పిన్ లు, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు. అనుమానాస్పద కాల్స్, మెసేజెస్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రోడ్డు భద్రతపై ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం,



హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడప కూడదనే ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఇలా చాలా విషయాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తో పాటు గ్రామ పెద్దలు, యువత, మహిళలు చురుకుగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారని ఎస్.ఐ నారాయణ రావు తెలిపారు.

# ఆడ్డురోడ్డుకు చేరుకున్న శ్రీరామ శోభాయాత్ర



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 13 (మనసులో మాట)** : విజయనగరం జిల్లా రామతీర్థం నుండి బయలుదేరిన సీతా, లక్ష్మణశ్రీ రామ శోభాయాత్రకు సోమవారం ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు జంక్షన్ వద్ద ఘనస్వాగతం పలికారు. దేవాదాయ శాఖ అధికారులు, పాయకరావు పేట నియోజకవర్గం కూటమి నేతలుతో పాటు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీరాములు వారి విగ్రహాజీర్ణోధారణ నిమజ్జన మహోత్సవంలో భాగం చేపట్టిన శోభాయాత్రలో పాల్గొన్నారు.. ఈసందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ టిడిపి కన్వీనరు కె. వేంకటేష్, పాయకరావుపేట మండల టిడిపి అధ్యక్షుడు పద్దు, నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు లక్ష్మణరావు, కోరుప్రోలు పిఏసి ఎస్ చైర్మన్ రామకృష్ణ, బిజెపి మండలపార్టీఅధ్యక్షుడు జోగినాయుడు, జనసేన నాయుకులు కార్తీక్, స్థానికనాయుకులు లక్ష్మీ నారాయణ, కె. నూకరాజు, గోవిందరావు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే పీజీఆర్ఎస్

**డుంబ్రిగుడ , ఏప్రిల్ 13 (మనసులో మాట)** : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కానుందని ఎంపీడీఓ విశ్వనాథ్, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు గిరిజన గ్రామాల సమస్యలపై వినతులను స్వీకరించారు. వచ్చిన సమస్యల వినతులను శాఖల అధికారులకు వివరించారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కావాలన్నదే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, దీన్ని




గిరిజనులు సద్వినియోగం చేసుకుని ప్రతి సోమవారం సమస్యలపై వినతులు సమర్పించవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంతినవలస లో వ్యక్తి అదృశ్యం

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 13 (మనసులో మాట)** : కురుపాం పోలీస్ స్టేషన్ పరిధి మంతిన వలస గ్రామంలో నివాసం ఉంటున్న ఒక వ్యక్తి అదృశ్యమైన కేసు నమోదు అయినట్లు కురుపాం ఎస్.ఐ పి.నారాయణ రావు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన మాట్లాడుతూ అప్పయ్యపేట గ్రామం, బొబ్బిలి మండలం కు చెందిన కర్రొతు శ్రీనివాసరావు (48) అనే వ్యక్తి ఒక కాంట్రాక్టర్ వద్ద సూపర్వైజర్గా పనిచేస్తూన్నాడని తెలిపారు.ఇతను కురుపాం మండలం మంతిని వలస ప్రాంతంలో నివాసం ఉంటున్నాడని, ఈ నెల 07 వ తేదీ ఉదయం సుమారు 09:00 గంటల సమయంలో, పాలకొండ వెళ్తున్నానని చెప్పి వెళ్లిన తర్వాత తిరిగి ఇంటికి రాలేదని పిర్యాదు అందిందన్నారు .ఆ తర్వాత నుండి అతని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్లో ఉండడంతో, కుటుంబ సభ్యులు మరియు బంధువులు చుట్టుపక్కల ప్రాంతాలలో గాలించినప్పటికీ ఎటువంటి సమాచారం లభించలేదని, ఈ విషయమై కుటుంబ సభ్యరాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కురుపాం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ వ్యక్తి ఎవరైనా కనిపించినా లేదా సమాచారం తెలిసిన వెంటనే



కురుపాం పోలీస్ స్టేషన్ 9121109477 కు తెలియ జేయాలని ఎస్.ఐ నారాయణ రావు కోరారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

**మునగపాక , ఏప్రిల్ 13 (మనసులో మాట)** : అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను వెంబడించి విజిలెన్స్ స్కాడ్ ముకేశ్ మాటువేసి పట్టుకున్నారు. చూచుకొండలోని రైతు పంట పొలాల నుండి మునగపాక వైపు తీసుకొస్తుండగా తిమ్మరాజుపేట మడిమాంబ అమ్మవారి గుడి సమీపంలో పట్టుకుని మునగపాక పోలీసులకు అప్పజెప్పారు. అక్రమంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి మట్టిని, గ్రావెల్ ను తరలిస్తున్న వ్యక్తులపై నిగా పెట్టమని విజిలెన్స్ స్కాడ్ ముకేశ్ తెలిపారు.



# కాలానుసారంగా ప్రజల్లో మార్పు రావాలి

**- బినామీలతో రాజ్యమేలుతున్న అతిపెద్ద సంస్థలు**
**- 10 నుంచి 15 సంవత్సరాల తర్వాత ఉద్యోగాల అవసరమే ఉండదు**
**- సాంకేతిపరంగా మరింత అభివృద్ధి..అర్థం కాలేదా..?**
**- కథనాన్ని చదవండి..ముందుగా మేల్కొనండి..**
**- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ రాకతో..**
**- భారతదేశం సాంకేతికపరంగా మరింత ముందుకు...**

**మల్కాపురం ( కే ఉదయ్ కుమార్ , ఏప్రిల్ 13 (మనసులో మాట)** : అతి విలువలతో కూడిన సంస్థ అయినటువంటి "కోడాక్ సంస్థ" గురించి ఈనాటి యువతరానికి తెలియకపోవచ్చు ,కానీ అప్పటి వారికి ఈ సంస్థ కోసం పూర్తిగా అవగాహన ఉండొచ్చు 1997 సంవత్సరంలో ,"కొ డాక్" సంస్థ లో సుమారు 1,60,000 మంది ఉద్యోగులు తమ పనులను నిర్వర్తించేవారు.అప్పట్లో వివాహాలకు, శుభకార్యాలకు ఫోటోలు తీసుకోవాలంటే కెమెరాలో కోడాక్ రీలుని వేసుకోవాల్సిందే. అప్పట్లో ఈ సంస్థకు ఎంతో డిమాండ్ ఉండేది. ప్రపంచ ఫోటోగ్రఫీకి 85% కోడాక్ కెమెరాలే ఉండేవి కానీ రాను రాను సాంకేతికపరంగా కొత్త పుంతలు తొక్కడంతో మొబైల్ కెమెరాల రాకతో ఈ సంస్థ పూర్తిగా కనుమరుగైపోయింది.అంతేకాదు ఈ కంపెనీ దివాళా తీసింది. వేలాది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఇదే పరిస్థితి మరెన్నో ప్రముఖ బ్రాండ్ల సంస్థలకు ఎదురయింది. హెచ్ఎంటి, గడియారాలు, బజాజ్ స్కూటర్లు, డైనోరా టీవీలు, మర్ఫీ రేడియోలు, నోకియా మొబైల్ ఫోన్లు, రాజ్ దూత్ బైకులు, అంబాసిడర్ కార్లు ఇలా ఎన్నో సంస్థలకు చెందిన ఉత్పత్తుల్లో ఎటువంటి నాణ్యత లోపం లేకుండా ఉత్తమ ప్రమాణాలతో కూడిన సంస్థలు పూర్తిగా కనుమరుగైపోయాయి. పై సంస్థలు మారుతున్న యుగానికి సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మారలేకపోయాయి. దీంతో ఈ సంస్థలు కనుమరుగవడానికి మూల కారణంగా చెప్పుకోవచ్చు,ఒక విషయాన్ని గుర్తుపెట్టుకోండి ఈరోజు మనం ఉన్న విధంగా రేపటి ప్రపంచం ఉండదు. వచ్చే 10 నుంచి 15 ఏళ్లలో 70%-90% ఉద్యోగాలు పూర్తిగా అంతరించిపోతాయి. మనం "న ళి5:21 ాపీ, 4/13/2026ి ం91 73867 92143: మనం "నాలుగో పారిశ్రామిక విప్లవం (ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూ లో అడుగుపెడుతున్నా ము అనటంలో ఎటువంటి సందేహం లేదు.




### టాప్ కంపెనీలు ఎలా మారాయి....

హాఉదాహరణకు ఉబర్, ఓలా,, కార్లు ప్రపంచంలోని అతి పెద్ద టాక్సీ కంపెనీ, కానీ ఒక్క కారు కూడా తన సొంతం కాదు అయినా కూడా ప్రపంచంలో ఈ సంస్థ రాజ్యమేలుతుందంటే కేవలం సాంకేతిక పరంగా నేటి ప్రపంచం ఎంత హై స్పీడ్ యుగంగా ఉన్నదని చెప్పుకోవచ్చు. ఒకప్పుడు ప్రజల తమ డబ్బులను బ్యాంకుల్లో జమ చేయడం తమ తమ అవసరాలకు కొద్ది నగదు తీసుకోవడం జరిగేది, కానీ ఇప్పుడు వాణిజ్య లావాదేవీలు ఫోన్ పే ,పేటీఎం, గూగుల్ పే, భారత్ పే ఇలా ఎన్నో ప్రైవేట్ సంస్థలు ప్రస్తుత ప్రపంచంలో పోటీ పడుతూ తమ మనుగడ సాగిస్తూ ప్రథమ స్థాయిలో నిలబడి ఉన్నాయంటే టెక్నాలజీ రోజు రోజుకు కొత్త పుంతలు తొక్కుతూ మానవాళికి ఎక్కడ పని లేకుండా చిటికలోనే అన్ని లావాదేవులు జరిగే విధంగా ముందుకు సాగుతున్నాయి. కొత్తగా చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే ఇప్పుడు అమెరికాలో కొత్తగా లాయర్లకు పని లేదు, ఎందుకంటే "ఐబీఎం వాట్సన్" అనే లీగల్ సాఫ్ట్వేర్, కొత్త లాయర్ కంటే బెటర్గా కేసులు వాదించగలదు. దీంతో 90% లాయర్లు పని కోల్పోతారు అన్న విషయం నగ్న సత్యం. 10% మాత్రమే మిగిలి ఉంటారుహా వాళ్లు కూడా ఎంతో ఈ వృత్తిలో నిష్ణాతులై ఉండాలి. రాను రాను క్యాన్సర్ డయాగ్నోసిస్ కోసం కూడా కొత్త వైద్యులు అవసరం లేదు వాట్సన్ సాఫ్ట్ వేర్ ద్వారా వైద్య నిపుణుల కంటే 4 రెట్లు వేగంగా, ఖచ్చితంగా రోగాలను గుర్తించగలవు. 2030 నాటికి కంప్యూటర్లు మానవ మేధస్సును మించి పని చేస్తాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. హాకొత్తగా కార్లు కొనాల్సిన అవసరం కూడా రానివ్వరు, వచ్చే 20 ఏళ్లలో 90 శాతం కార్లు రోడ్లపై కనబడవు. మిగిలిన కార్లు ఎలక్ట్రికల్ లేదా హైబ్రిడ్ కార్లు అవుతాయి. పెట్రోల్ అవసరం పూర్తిగా తగ్గిపోతుంది, తద్వారా అరబ్ దేశాల ఆర్థిక వ్యవస్థ కూలిపోతుంది. మీకు కారు కావాలంటే ఉబర్ సాఫ్ట్ వేర్ సంస్థలక? అర్జీ పెట్టుకుంటే డ్రైవర్ రహిత కారు మీ ఇంటి ముందుకు వస్తుంది. ఈ మార్పులతో ఎన్నో రంగాలు మూసివేయబడతాయి. ట్రాఫిక్ పోలీస్ అవసరం ఉండదుహా ఎందుకంటే ట్రాఫిక్ అనే సమస్య ఉండదు. అప్పుడు కార్లకు ఇన్సూరెన్స్ అవసరం లేదు, ఎందుకంటే ప్రమాదాలు 99% తగ్గిపోతాయి. పెట్రోల్ బంకులు మూతపడతాయి. ఎందుకంటే ఇప్పటికే భారత దేశంలో చాలామంది ఎలక్ట్రికల్ కార్లనే ఉపయోగిస్తున్నారు.

### గత 10 ఏళ్లలో మనం చూసిన మార్పులు...

హాఇంతకుముందు మనము దూరంగా ఉన్న మన బంధువులు తో పాటు ఎవరితోనైనా మాట్లాడాలంటే ఎస్.టి.డి బూత్ల కు వెళ్లేవాళ్లు కానీ మొబైల్ రాకతో నశించిపోయాయి. అన్ని వ్యాపార రంగాల్లోకి రాజ్యమేలుతున్న ఫ్లిప్ కార్ట్, అమెజాన్...మానవునికి కావలసిన నిత్యవసర వస్తువులు ఉప్పు నుంచి పప్పు వరకు కాయగూరలు, ఇంటికి కావలసిన సామగ్రి, చిన్నపిల్లవాడి నుంచి పెద్దవారి వరకు దుస్తులు తో పాటు ఎలక్ట్రానిక్ రంగాల్లో పై సంస్థలు ఆదిపత్యం చలాయించడంతో రిటైల్ షాపింగ్ సంస్థలు తమ వ్యాపారాలు మందకోడిగా సాగుతున్నాయని వాపోతున్నారు. అదేవిధంగా ఆరోగ్యపరంగా చూసుకుంటే కావలసినహా మందులు దుకాణాల్లో కొనుగోలు చేసే కన్నా మన ఇంటి ముందుకే వచ్చే ఇచ్చే విధంగా ఎన్నో మందుల సంస్థలు రాజ్యమేలుతున్నాయి. కూడాహా పై సంస్థలు రాకతో రిటైల్ రంగం మరింత నిరసించిపోయింది. నగదు రహితంగా అంతా డిజిటల్ పద్ధతే పేటీఎం ,గూగుల్ పే, హస్తగతమవుతున్నాయి అంటే మనం అర్థం చేసుకోవాల్సింది, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ రాకతో, సాంకేతికపరంగా ప్రపంచవ్యాప్త మార్పును మనం అంగీకరించిన వలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. హాలేకపోతే కాలానికి బలి అవ్వక తప్పదు మార్పును ముందుగా అర్థం చేసుకున్నవారే భవిష్యత్తును శాసిస్తారు..

# రాజ్యాంగ బద్ధమైన గ్రామసభలను సక్రమంగా నిర్వహించాలి

## ఓటరు అక్షరాస్యత వేదిక వ్యవస్థాపకులు డి సూర్యారావు



**శృంగవరపుకోట , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఈరోజు శృంగవరపుకోట పట్టణం లోని ఒక ప్రైవేటు హాల్లో మీడియా ప్రతినిధుల సమావేశంలో ఓటరు అక్షరాస్యత వేదిక ఉపాధ్యక్షులు లంక సాంబమూర్తి కార్యదర్శి ఆర్ సూరిదేముడు తో కలిసి వేదిక వ్యవస్థాపకులు డి సూర్యారావు మాట్లాడుతూ ఓటరు అక్షరాస్యత వేదిక ప్రధాన లక్ష్యం రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ గ్రామసభలను సక్రమంగా నిర్వహించేలా ప్రభుత్వంతో ప్రత్యుత్తరాలు జరపడం అలాగే గ్రామ సభకు సభ్యులు అయినటువంటి ఓటర్లకు గ్రామ సభ గూర్చి పూర్తిగా అవగాహన కల్పించడం జరుగుతున్నదని మినీ పార్లమెంట్ మినీ అసెంబ్లీ గా పిలవబడే రాజ్యాంగ బద్ధమైన గ్రామసభలను విజయవంతం చేయడం ద్వారా మాత్రమే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని ఈ ఏడాదికి మొదటి గ్రామ సభ రాజ్యాంగ పితామహులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు నుంచి జరగవలసి ఉన్నదని ఆరోజు సెలవు కారణంగా మన జిల్లాలో ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో ఉన్న 27 మండలాల యొక్క గ్రామ సభల షెడ్యూలు డిప్యూటీ ఎండిఓ లు రిలీజ్ చేయడం జరిగినదని ఈ సభలో ముఖ్యంగా బడ్జెట్ ప్రణాళిక గత సంవత్సర కాలంలో జరిగిన లావాదేవీలు ఆడిట్ రిపోర్టు గత ఏడాది కాలంలో జరిగిన పనులు వాటి ప్రగతి తో పాటు ఈ ఏడాది యొక్క అభివృద్ధి ప్రణాళిక అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ గ్రామ సభలను సక్రమంగా నిర్వహించడం వలన పంచాయతీల్లో అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏ ఏ పనులు జరుగుతున్నవి మరియు ఎంత ఖర్చు అవుతున్నది అనే విషయం ప్రజలకు అర్థమవుతుందని అప్పుడే గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే పనుల్లో ఎలాంటి అవినీతి జరగకుండా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ గ్రామ సభల సక్రమ నిర్వహణలో కీలక బాధ్యత డివిజనల్ పంచాయతీ అధికారుల ది డిప్యూటీ ఎండివోలది గ్రామ కార్యదర్శిది అలాగే సర్పంచుల స్థానంలో నియామకం కాబడిన స్పెషల్ ఆఫీసర్లు దే నని అలాగే ఈ దేశానికి సార్వభౌములు యజమానులైనటువంటి గ్రామ సభ సభ్యులైనటువంటి గ్రామ ఓటర్లు తప్పనిసరిగా హాజరై తమ గ్రామ అభివృద్ధికి తమ అభివృద్ధికి భవిష్యత్ తరాల అభివృద్ధికి బాటలు వేయాలని ఓటరు అక్షరాస్యత వేదిక తరపున ప్రభుత్వ అధికారులకు గ్రామ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు

# విద్యార్థుల లో చైతన్యం రావాలి



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** కలం తో విజయం సాధించొచ్చు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విద్యార్థుల్లో చైతన్య రావాలి అంబేద్కర్ ఆశయ సాధనకై నడవాలని ఆళ్ల ప్రవీణ్ కుమార్, రేబాక మధుబాబు పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఆళ్ళ ప్రవీణ్ కుమార్ మరియు వేల్పులవీధి బాలికల ఉన్నత పాఠశాలలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహిస్తూ అతిథులుగా ప్రధానోపాధ్యాయులు సంధ్య కుమారి, మాజీ జిల్లా డివిఎంసి సభ్యులు రేపాక మధుబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శిల్పి ఆళ్ళ సాయి కుమార్,డివిఎంసి సభ్యులు బొడ్డేడ అప్పారావు, ఎస్ ఐ జక్కుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు జి, రాజు నేతాజీ, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రామయ్య, పోస్టల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ వైబి పలస రావు, అబ్దుల్ కలాం సేవా సంఘం సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆడారి పవన్, పసగాడా నాగేంద్ర, అబ్దుల్ కలాం సేవా సంఘం కార్యవర్గ సభ్యులు ఎస్.కె భాష, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు అందరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర తెలుసుకోవాలని అలాగే రాజ్యాంగం పై పూర్తి అవగాహన కల్పించుకోవాలని దేశం కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని, అవన్నీ కూడా మనం తెలుసుకోవాలని, విద్య తోటి దేనినైనా సాధించగలమని ఆయన నిరూపించారు అన్నారు. ప్రతి ఒక్కరు కూడా విద్యపై పూర్తి పట్టు సాధించాలని అన్నారు.

# నేషనల్ స్పోర్ట్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్.. ఇండోర్ & ఔట్ డోర్ గేమ్సలలో శిక్షణ



**నర్సీపట్నం , ఏప్రిల్ 13 (మనసు లో మాట) :** ఈనెల 15 నుండి ప్రారంభం (45 రోజుల పాటు) మే 31 వరకు వేదిక నర్సీపట్నం గ్యాస్ ఆఫీసు వెనుక గవర వీధి లో స్పోర్ట్స్ కు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది..ట్రైనింగ్ ఇవ్వబోవు స్పోర్ట్స్ గేమ్స కరాటే, యోగా, చెస్, ఉషూ, క్యారమ్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్,కర్రసాము, నాన్ చాక్ డ్రాయింగ్, డాన్స్ (క్లాసికల్ మరియు వెస్టన్ లలో) మరియు ఫిట్నెస్ వైట్ లాస్ వంటి శిక్షణ (మహిళలకు) ఉదయం 6 నుండి సాయంత్రం 8 గంటలలోపు (6 బ్యాచ్ లలో) శిక్షణ ఇవ్వడం జరుగుతుంది..దీనికి కోచ్ వేపాడ ప్రియాంక ఎం పి ఈ డి.ఎన్ ఎల్ ఎస్, బ్లాక్ బెల్ట్ మరియు ఇతర సీనియర్ మహిళా కోచ్ లు మే 31 వరకు జరుగు ఈ ట్రైనింగ్ క్యాంప్ లలో పాల్గొంటారు అప్లికేషన్ వివరాలకు ఫోన్ 8125532279. ఓ ఆర్ / 7382329353 మరియు ఎన్టీఆర్ స్టేడియంలో కూడా సంప్రదించి పేర్లు రిజిస్టర్ చేసుకోవచ్చును ఒక్కొక్కరు 1 నుండి 3 క్రీడలలో ఎంపిక చేసుకోవచ్చును) క్రీడా శిక్షణ లో ప్రతి రోజు డైట్ గుడ్లు, పళ్ళు, బిస్కెట్, కేక్స్, రాగి మాల్ట్ వంటి పోషక ఆహారాలు ఇస్తారు క్యాంప్ అనంతరం వారికి సర్టిఫికె ట్స్ కూడా ఇవ్వడం జరుగుతుంది

# ధ్వంసమైన శ్రీ కోదండ రామస్వామి విగ్రహాలు నిమజ్జనానికి తరలింపు

**- వైసీపీ ప్రభుత్వ హయాంలో విగ్రహాల ధ్వంసం ఘటన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది : కర్రోతు బంగార్రాజు**



**నెల్లిమర్ల , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** నెల్లిమర్ల మండలం రామతీర్థం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో కొండపైన ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి ధ్వంసమైన విగ్రహాలను వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం కొత్తపల్లి గోదావరిలో నిమర్జనం చేయుటకు సోమవారం రామతీర్థం దేవాలయం నుండి ప్రత్యేక పూజలు జరిపించి ధూప దీప నైవేద్యాలతో సంబరాల నడుమ నిమజ్జనానికి స్వామివారి విగ్రహాలను సాగనంపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ, "వైసీపీ ప్రభుత్వ హయాంలో రామతీర్థం వంటి పవిత్ర క్షేత్రంలో జరిగిన విగ్రహాల ధ్వంసం ఘటన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది. దేవాలయ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పుడు, అలాంటి ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమని. అంతేకాకుండా ఈ విషయంపై ప్రశ్నించిన టీడీపీ కార్యకర్తలపై అనవసరంగా కేసులు నమోదు చేయడం కూడా జరిగిం ది.కానీ,ఇప్పుడు ఆగమ శాస్త్రాల ప్రకారం విగ్రహాలను గౌరవ ప్రదంగా నిమజ్జనం చేయడం ద్వారా ధార్మిక పరిరక్షణకు మేము కట్టుబడి ఉన్నామని తెలియజేసారు . శ్రీ కోదండ రామస్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖశాం తులతో ఉండాలని కోరుకుం టున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు విజయనగరం నియోజకవర్గం అధితి గజపతి రాజు,నడుపూరు ఈశ్వరరావు, నెల్లిమర్ల నియోజ కవర్గం లోకం నాగమాధవి ,విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద కుమార్,కర్రోతు సత్యన్నారాయణ , ఏ ఎం సి చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు , పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తాడి సత్యనారాయణ ,తిరుపతి రావు,గురాన అసిరి నాయుడు, పోతుల రాజాప్పన్న , గురాన చక్రధర్ ,మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలుపులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కరపత్రాలను ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** నర్సీపట్నం లోని అయ్యన్న కాలనీలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ తలుపులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మరియు 11వ వార్షిక జాతర మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరపత్రాలను విడుదల చేసిన ఆయన, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ నెల 22 నుండి ప్రారంభం కానున్న ఈ ఉత్సవాల్లో భాగంగా 23వ తేదీన విగ్రహ ప్రతిష్ట, అనంతరం 28వ తేదీన వార్షిక జాతర వైభవంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు కోరారు.

# గాజువాక లో ఆంధ్ర యూనివర్సిటీ శతబ్ది ఉత్సవాలు



**గాజువాక , ఏప్రిల్ 13 (మనసులో మాట):** గాజువాక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఈరోజు గాజువాకలో నిర్వహించిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రయూనివర్సిటీ విద్యా సేవలు,పరిశోధనలో సాధించిన ఘనతలను ప్రశంసిస్తూ, ప్రతి విద్యార్థి సమయపాలన మరియు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ కళాశాలల విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు.పలు కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది



**చింతపల్లి , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** దండకారణ్య విమోచన సమితి సభ్యురాలు కాగి వెంకాయమ్మ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో పారిశుద్ధ్య సమస్యతో పాటు మురుగు కాలువల సమస్య రాజ్యమేలుతుందన్నారు. పంచాయితీలో అరకొరగా ఉన్న పారిశుధ్య కార్మికులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారి లో మాత్రమే ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారని, వారపు సంత ఏర్పాటు చేసే ప్రాంతాలలో వారానికి ఒకరోజు మాత్రమే పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే అన్నారు.

అటువంటి మండల కేంద్రంలో ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర పేరిట క్లీన్ అండ్ గ్రీన్ అంటూ హడావుడి చేసే అధికారులు ఆ తరువాత ఆ విషయాన్ని పూర్తిగా మరచిపోతున్న విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. ప్రస్తుతం చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ ఉత్సవాన్ని పురస్కరించు కొని చేపడుతున్న పారిశుద్ధ్య, మురుగు కాలువల పనులలో, నిలిచిపోయిన మురుగు కారణంగా వెలువడుతున్న దుర్గంధం గృహస్తులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. రామాలయంలో పలు వీధులలో మురుగు కాలువలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో మురుగు నీరు లోతట్టు ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి కల్పించకపోవడంతో కాలువలలో నిలిచిపోయిన మురుగు నీటి కారణంగా దుర్గంధం వ్యాపించడమే గాక, దోమలు వృద్ధి చెందడం, తద్వారా దోమకారక వ్యాధులు వ్యాప్తి చెందడం పరిపాటిగా మారిందన్నారు. ఇటువంటి పరిస్థితుల లో సమస్యను పరిష్కరించాలని అధికారుల కు ఎన్నిసార్లు విన్నవించుకున్నా, పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారి ఎత్తైన ప్రదేశాల నుంచి వచ్చే వర్షపు నీటి కారణంగా కాలువలలోని మురుగునీరు తమ ఇంటి పైకి దూసుకొస్తూ ఇబ్బంది కలిగించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అటువంటి సమస్యలతో సతమతం అవుతున్న తమ సమస్యను పరిష్కరించేందుకు రాని అధికారులు నేడు ఉత్సవం పేరిట జరుగుతున్న పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించడం స్వాగతించ దగ్గ విషయమే అయినప్పటికీ, ఈ మురుగు కాలువల సమస్య పరిష్కారానికి ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత శాఖ అధికారులను ఈ సందర్భంగా ఆమె కోరుతున్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలే ముందు జరుగుతాయా ?

**- స్థానిక సంస్థల ఎన్నికలపైనే.. తర్జనభర్జన మంత్రి**
**- ఎమ్మెల్యే విసి చుట్టూ తిరుగుతున్న ఆశావాహులు**
**- మున్సిపాలిటీలో రిజర్వేషన్ల పైనా నేతల సమాలోచనలు**
**- అంతు పట్టని వైఎస్ఆర్సిపి వ్యూహం**
**- కూటమిలో పురపాలక సంఘం పై పెరుగుతున్న ఆశావాహులు**
**- పలాస పురపాలక పీఠం పై కన్ను వైశ్యులు కింతలి కళింగులు పిఠాన్ని ఆశిస్తున్నారు.**
**- వేడెక్కుతున్న పలాస మున్సిపాలిటీ రాజకీయలు మున్సిపాలిటీ ఎన్నికల పోటీకు అధిక వ్యయం చేసే వ్యక్తికీ అన్వేషణ**

**పలాస , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** స్థానిక సంస్థల పాలకవర్గం మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు గడువు ముగిసింది. అధికారుల పాలన ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఇంకా జిల్లా పరిషత్, మండల పరిషత్ పాలకవర్గాల గడువు సెప్టెంబర్ నెల వరకు ఉంది. గ్రామపంచాయతీలు, కార్పొరేషన్, మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు మునిసినప్పటికీ, ఇందులో పురపాలక సంఘాల ఎన్నికలు ముందుగా వస్తాయన్న ప్రచారం సాగుతుంది. పలాసలో కూటమి టిడిపి,వైసీపీ ఆశవాహులు మున్సిపాలిటీ పీఠం పై కన్ను.జిల్లా పరిషత్ పాలకవర్గాల విషయానికి వస్తే, జిల్లాల పునర్విభజన అంశంతో పాటు బిసి జనగణన అంశం కూడా తేలవలసి ఉంది. ముందుగా గ్రామపంచాయతీ , మున్సిపాలిటీ ఎన్నికల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఎన్నికలు నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై తర్జనభర్జనలు సాగుతున్నాయి. స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనేకమంది ఆశావహులు తెరపైకి వస్తున్నారు. రిజర్వేషన్లు కూడా మారిపోయే అవకాశాలు ఉన్నాయి. వాటిపై ఎన్నికల ప్రక్రియ మొదలైతే నిర్ణయాలు ఏమిటన్నది తేల నుంది. స్థానిక సంస్థల్లో ముఖ్యంగా పలాస– కాశీబుగ్గ పురపాలక సంఘంలో చైర్మన్ లుగా పోటీ చేసేందుకు పలువురు నేతలు ఇప్పటినుంచే వ్యూహాల్లో ఉన్నారు. కొందరు ఆశావాహులు గ్రౌండ్ వర్క్ చాలా రోజుల నుంచి చేసుకుంటూ వస్తున్నారు. మరికొందరు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, చుట్టూ తిరుగుతుంటే.. మరికొందరు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చనాయుడు,, కేంద్ర విమా నయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయు డు ఆశీస్సుల కోసం.. వారిని ప్రసన్నం చేసుకునే దిశగా నిత్యం వారి వెంటే కొందరు తిరుగు తున్నారు. మరికొందరు వేగం పెంచారు. ఇక పలాస ఎమ్మెల్యే కూడా ఎవరిని పోటీకి దింపాలనే దానిపై ఇప్పటి నుంచే ఆలోచన చేస్తున్నట్లు బోగట్ట. ఎవరికి మాట ఇవ్వకపోయినా ఆఖరు నిమిషంలో నిర్ణయం తీసుకోవడం సహజం. ఇక్కడ మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరన్నది పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నిర్ణయంపై ఆధారపడి ఉంది. ఇటీవల మున్సిపాలిటీ తో గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు ముగి యడంతో, మున్సిపల్ కౌన్సిలర్లతోపాటు గ్రామ పంచాయతీ సర్పంచులను వైఎస్ఆర్సిపి తరఫున రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ( తాజా మాజీలు ) ఘనంగా సన్మానించారు. ముందుగా మున్సిపాలిటీ ఎన్నికలు వస్తాయంటూ... సంకేతాలు ఇవ్వడంతో ఒక్కసారి పలాస రాజకీయాలు వేడెక్కాయి. ఈసారి ఎన్నికలు కూడా వైఎస్ఆర్సిపి ప్రతిష్టాత్మంగానే భావిస్తుంది. గతంలో వలే కాకుండా ఈసారి రాష్ట్రస్థాయిలో జనసేన, బిజెపి కూడా ఎన్నికల్లో కూటమిగా పోత్తులు ముడిపడి ఉన్నందున తెలుగుదేశం పార్టీ కేటాయింపులు పైన అధిష్టానం నిర్ణయాలు తీసుకోవలసి ఉంది. ఏ స్థానం ఏ పార్టీకి అనే దానిపైన స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటి నుంచే వ్యూహం ప్రతి వ్యూహాలు మొదల య్యాయి. గత ఎన్నికల నాటికి అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోలేదు. దీంతో స్థానిక సంస్థల్లో ప్రతిపక్షం అనేది లేకుండా పోయింది. వైయస్సార్సీపీకి పాలకవర్గాలు దక్కాయి. అయితే రాష్ట్రంలో అధికారం మారిపోయాక స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఈసారి కూటమి పార్టీలలో ఆశావాహులు జాబితా రోజురోజుకు పెరుగుతుంది. తెలుగుదేశం పార్టీ నుంచి కళింగ వైశ్య యాదవ దేవాంగ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, కార్మిక నేత, నాలుగు పర్యాయాలు కౌన్సిలర్ గా ఏకధాటిగా ప్రాతినిధ్యం వహించిన దువ్వాడ శ్రీకాంత్ మున్సిపల్ చైర్మన్ పీఠానికి అన్ని విధాల అర్హు డని , అటువంటి వ్యక్తికి అభ్యర్థిగా బలపరిస్తే, సునాయసంగా విజయం సాధిస్తామంటూ టిడిపిలో మెజార్టీ కేడర్ నోట వినిపిస్తున్న మాటలు ఇవి. యాదవ సామాజిక వర్గానికి చెందిన లోడగల కామేష్ మున్సిపల్ చైర్మన్ పీఠం ఆశిస్తున్నారు. కళింగ కోమటి సామాజిక వర్గం నుంచి మల్లా శ్రీనివాసరావు,టంకాల గుప్త చైర్మన్ పీఠాన్ని ఆశిస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి వైసిపి రాజకీయాల్లో కొనసాగుతున్న రెడ్డిక సామాజిక వర్గానికి చెందిన గాలి కృష్ణారెడ్డి కూడా చైర్మన్ అభ్యర్థి రేసులో ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో దేవాంగ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మల్లేశ్వరరావు సోదరుడు మలిపెద్ది చిన్ని, విద్యావంతుడైన పైల చక్రధర్, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన గోర్ల చంద్ర రావు మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఆశిస్తున్నారు. జిల్లా రాజకీయాలను ప్రభావితం చేయగల కింతలి కళింగ సామాజిక వర్గ పెద్దలు మాత్రం ఎలాగైనా పలాస– కాశీ బుగ్గ పురపాలక సంఘం చైర్మన్ పీఠం కింతలి కళింగుల కే ఇవ్వాలంటూ ప్రధాన రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతున్నారు. గత ఏడాది ఎచ్చెర్ల సమీపంలో కళింగ సామాజిక వర్గ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి అన్ని ప్రాంతాల నుంచి వేలాదిమంది భారీగా తరలివచ్చి.. తమ సామాజిక వర్గానికి సంఘీభావం తెలియజేసిన తీరు .. రాజకీయ పార్టీల్లో పెద్ద చర్చనీయమైంది. ఒకప్పుడు రాజ్యాధికారంలో భాగస్వామ్యమైన బొడ్డేపల్లి రాజగోపాల్, హనుమంతు అప్పయ్య దొర, డాక్టర్ కె. విశ్వనాథం, కేంద్ర మంత్రిగా సేవలందించిన డాక్టర్ కిల్లి కృపారాణి, ఎమ్మెల్యేలుగా సేవలు అందించిన డాక్టర్ కొర్ల రేవతిపతి, దువ్వాడ నాగవళి, మజ్జి తులసీదాస్, మజ్జి నారాయణరావు వంటి నేతలంతా కళింగ సామాజిక వర్గానికి చెందినవారు కావడం విశేషం. తమ సామాజిక వర్గంలో అనైక్యత వల్ల మరికొన్ని సామాజిక వర్గాలు తమలో తమకు రాజకీయ విభేదాలు కల్పించి, సుదీర్ఘకాలం ఆయా సామాజిక వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కాబోయే విధంగా కుట్రలకు పాల్పడినాయని, అందువల్ల కళింగ సామాజిక వర్గానికి గట్టి ఎదురు దెబ్బలు తగిలినట్లుగా వాళ్లంతా భావిస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో కళింగ సామాజిక వర్గం మళ్లీ పూర్వ వైభవం సాధించేటట్లు కృషి చేసేందుకు తగ్గ వ్యూహరచన చేస్తున్నారు. ముందుగా వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో కింతలి కళింగ సామాజిక వర్గం సత్తా చూపించేందుకు సర్వశక్తులను కూడ గట్టుకొని సిద్ధమవుతోంది. పలాస మున్సిపాలిటీలో కింతలి కళింగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించకపోతే పార్లమెంటు, ఎమ్మెల్యే ఎన్నికలలో ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ప్రధాన రాజకీయ పార్టీలలో ఇప్పటికే చర్చ మొదలయ్యింది. ఇది ఇలా ఉండగా పలాస నియోజకవర్గంలో జనసేన పార్టీ కూడా క్షేత్రస్థాయి నుంచి బలోపేత దిశగా వ్యూహరచన చేస్తుంది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తమ పార్టీ కే ప్రకటించాలంటూ జన సైనికులు ఆయా అధిష్టానాలపై తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నట్లు బోగట్ట. గత వైయస్సార్సీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గాని, వివిధ నామినేటెడ్ పదవులు నియామకంలో వివిధ సామాజిక వర్గా లకు సమన్యాయం చేశారని చెప్పవచ్చు. కింతలి కళింగ సామాజిక వర్గానికి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అధిష్టానాలు ఎంత మేర ప్రాతినిధ్యం కల్పిస్తాయో చూడాలి మరి. వైయస్సార్సీపీ మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈసారి వైయస్ఆర్సీపీ కూడా కింతలి కళింగ సామాజిక వర్గానికి చెందిన వారికే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దింపేందుకు సమర్థవంతమైన నాయకత్వం కోసం అన్వేషిస్తున్నట్లు బోగట్ట. మరి ఎన్నికలు ఎప్పుడు వస్తాయో చూడాలసి ఉంది. పలాస మున్సిపాలిటీ ఎన్నికల్లోను అశావాహులు సందడి నెలకొంది.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందివ్వడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందివ్వడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు.సోమవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నిధులు అందించడం జరుగుతుందని అన్నారు. కురుపాం మండలానికి చెందిన బియ్యాలవలస గ్రామానికి చెందిన పాలక సుందరరావు కు 30786/-,మరియు కిచ్చాడ గ్రామానికి చెందిన పద్మనాదం సుస్మిత కు 23,400/- మరియు కురుపాం గ్రామానికి చెందిన కర్రి సత్యంనాయుడుకు 52,522/- రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. చెక్కు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధులు తమకు అందేలా కృషి చేసిన కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కె.వి.కొండయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, కురుపాం పిఎసిఎస్ చైర్మన్ డొల్లు కిషోర్, నాయకులు కడాయి, రామకృష్ణ, శ్రీను, సుబ్బలక్ష్మి, రంగారావు, మాసయ్య, కూటమినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ప్రచారం



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్చేందుకు ప్రభుత్వం తోలుపెట్టిన ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ కలిసి గ్రామాల్లో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత పరిమాణాలతో కూడని విద్యను అందిస్తున్నట్లు తల్లిదండ్రులను ఒప్పించి రెండు రోజులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో సోమలింగపాలెం, పరిసర గ్రామాలలో సోమలింగపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ పాలమర శెట్టి నాగ విశ్వేశ్వరరావు తో కలిసి పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.వి.యస్. సాయిబాబా మరియు ఉపాధ్యాయులు ఇంటి ఇంటికి వెళ్లి తల్లితండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతులు, ప్రభుత్వ పథకాలు, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తదితర విషయాలు తల్లిదండ్రులకు తెలియజేస్తూ ప్రచారం చేశారు.చైర్మన్ ముగ్గురు పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తూ, మిగతా తల్లిదండ్రులకు చెప్పడం ఆదర్శనీయం.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన బిజేపి నేత డా.కేఎన్ఆర్



**గాజువాక , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** కొత్త గాజువాక మార్కెట్ దగ్గర శ్రీ పూజా ఖజానా స్టోర్స్ యజమాని సింగంశెట్టి సతీష్ కుమార్ సౌజన్యంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసారు. ముఖ్య అతిధిగా బిజేపి గాజువాక ఇంచార్జ్ మరియు రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అందరికీ మజ్జిగ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో మార్కెట్ కి వచ్చే ప్రజల కోసం ఇటు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరమని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన సతీష్ కుమార్ మరియు అతని కుమారుడు ఆర్.ఎస్.ఎస్ నాయకులు లీలాకృష్ణ ఇద్దరూ ఇటువంటి సేవా మరియు వినాయక చవితి, దసరా వంటి పూజా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. తరచూ మార్కెట్ కి వందలాది మందికి పైగా వస్తారని , వారికి దాహం తీర్చే గొప్ప మంచి కార్యక్రమం చేపట్టారని కొనియాడారు.

### కార్పొరేట్ కంపెనీల అభివృద్ధి కోసం పచ్చని ప్రకృతిని నాశనం చేస్తున్న ప్రభుత్వాలు

**అచ్యుతాపురం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** రాంబిల్లి మండలం, వెంకయ్యపాలెం, గజ్జిరెడ్డిపాలెం, మన్యపు చింతివ రెవెన్యూ గ్రామాలలో సిపిఎం బృందం పర్యటించి, గూగుల్, రెన్యూ సోలార్ నిర్వాసిత రైతులను, సమస్యలు అడిగి తెలుసుకున్న సిపిఎం పార్టీ రాంబిల్లి మండల కార్యదర్శి, జి దేవుడు నాయుడు, అచ్చుతాపురం నాయకులు, కె సోమ నాయుడు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నో దశాబ్దాలుగా, పచ్చని ప్రాంతంగా ఉన్న జడ్ చింతవా, మన్యపు చింతవా రెవిన్యూ గ్రామాలలో, వేలాది కొబ్బరి చెట్లు, జీడి మామిడి, యూక్లిప్టస్, అకేసువంటి చెట్లను, ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం, రెన్యూ సోలార్, అదాని డేటా సెంటర్ల ప్రైవేటు కార్పొరేట్ లాభాల కోసం పచ్చని ప్రాంతాన్ని సర్వ నాశనం చేస్తున్నారని, మాకు ఎటువంటి భరోసా ఇవ్వలేదని, ఒకపక్క సముద్రం, మరోపక్క ఇటువంటి కంపెనీలు వస్తే మేము ఎలా బ్రతకాలని, ఈ మూడు గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారని సిపిఎం నాయకులు అన్నారు.

# డ్వాక్రా సభ్యులు, విఓఏల సమస్యల పరిష్కారానికి ఆందోళనకు సిద్ధం



**రోలుగుంట , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మండలంలోని డ్వాక్రా (స్వయం సహాయక సంఘాల) సభ్యులు మరియు విఓఏలు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆందోళనకు సిద్ధమయ్యారు. ఏళ్ల తరబడి డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు, ఋణ సదుపాయాలను వినియోగిస్తూ జీవనోపాధిని సాగిస్తున్నామని వారు తెలిపారు. ఇటీవల ఎస్ఆర్ఎస్ యాప్ ద్వారా 80 శాతం హాజరు తప్పనిసరి చేసిన నిబంధన వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సభ్యులు వాపోయారు. రోజువారీ కూలి పనులు, వలసలు, పట్టణాల్లో ఉపాధి కారణంగా అందరూ ఒకే సమయంలో హాజరు కావడం సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. అందువల్ల ఎఫ్.ఆర్.ఎస్ హాజరు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, ప్రభుత్వం హామీ ఇచ్చిన 10 లక్షల రూపాయల వరకు వడ్డీ రాయితీని వెంటనే అమలు చేయాలని కోరారు. గతంలో 'అభయ హస్తం' పథకం కింద చెల్లింపులు చేసిన 60 ఏళ్లు దాటిన అర్హులందరికీ పెన్షన్ ఇవ్వాలని, లేకపోతే చెల్లించిన మొత్తాన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. స్వావలంభన ఇన్సూరెన్స్, మహిళా మార్టుల పేరుతో వసూలు చేసిన డబ్బులకు సంబంధించి ఎటువంటి లాభాలు అందలేదని, కొన్ని మార్టులు మూసివేయబడిన నేపథ్యంలో సభ్యుల డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరారు.ఇక విఓఏలు గత మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారికి తగిన వేతనాలు చెల్లించడంతో పాటు మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, రీచార్జ్ సదుపాయం కల్పించాలని, 10 లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 13న మండల కేంద్రంలో, అలాగే ఈ నెల 27, 28 తేదీలలో కలెక్టర్ కార్యాలయాల వద్ద రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, అప్పారావు, పార్వతి రాజబాబు,నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాల నగదును తిరిగి చెల్లించాలి

**అసభ్య పదజాలంతో మాట్లాడుతున్న డి పి ఎం పై చర్య తీసుకోవాలి : సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు**



**డుంబ్రిగుడ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు ఇన్సూరెన్స్ నిమిత్తం చెల్లించిన స్వాలంబన, అభయహస్తం పేరుతో సభ్యులు వద్ద రోజుకి రూపాయి చొప్పున సంవత్సరానికి 36 రూపాయలు వసూలు చేశారని ఈ పథకం ప్రస్తుతం నిలిపివేశారని తక్షణం పొదుపు డబ్బులు తిరిగి మహిళా పొదుపు సంఘాలకు చెల్లించాలని సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు ఈ మేరకు ఐకెపి వివో ఏల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం డుంబ్రిగూడ మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద డిమాండ్స్ సాధనకై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీర్ఘకాలంగా క్షేత్రస్థాయిలో డ్వాక్రా మహిళలకు అనేక సేవలందిస్తున్న వివోఏలకు వేతనాలు పెరగలేదని రోజురోజుకు ధరలు పెరుగుతున్న తగిన విధంగా వేతనాలు పెరగకపోవడంతో వివో ఏలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పొదుపు మహిళలకు 10 లక్షల వరకు వడ్డీ రాయితీ ఇస్తామని ఎన్నికల హామీ తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల స్త్రీ నిధి ఇన్సెంటివ్, మూడు నెలల పక్క వేతనాలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని ,పొదుపు మహిళలకు ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిమ్ కార్డులు మొబైల్స్ ఇవ్వాలని అన్నారు. జిల్లా డిపిఎం మార్టిన్ కింది స్థాయి ఐకెపి వివోఏల పట్ల అసభ్య పదజాలలతో గిరిజన ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరిగాలేదని ఇలాంటి ఉద్యోగులను తక్షణం బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అతని మీద చర్య తీసుకోవాలని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కిల్లో భాస్కరరావు , మండల ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసరావు, కోశాధికారి ప్రసాద్ రావు, ఆ సంఘం నాయకులు భగత్ రామ్ , వివో ఏలు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతి గర్వించాల్సిన మహోన్నతుడు రేబాక రామారావు : దాడి వీరభద్రరావు



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** అనకాపల్లి పట్టణం లక్ష్మీదేవి పేట లో ఇటీవల మృతి చెందిన సంఘ సేవకులు రేబాక రామారావు సంస్మరణ సభ జరిగింది. ఇటీవల మృతి చెందిన రేబాక రామారావు జాతి గర్వించదగ్గ వ్యక్తి అని ఆయన్ని ఈ విధంగా కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. మాజీమంత్రి దాడి వీరభద్రరావు రామారావు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ జాతికి పెద్దన్నగా ప్రతి ఒక్కరికి దిశా నిర్దేశాన్నిస్తూ ముందుకు నడిపించే వ్యక్తిని ఒక గొప్ప వ్యక్తిని జాతి గర్వించదగ్గ వ్యక్తిని కోల్పోయామని, ఆయన లేని లోటు పోర్చలేనిదని వీరభద్ర రావు అన్నారు. క్రమశిక్షణ, నీతి నిజాయితీగా సుదీర్ఘకాలం పాటు తెలుగుదేశం పార్టీకి సేవలు అందించారని ఆయన కొనియాడారు.దళిత సంఘాల నాయకులు బోనీ గణేష్, పావడ కామరాజు, దయాల్ రాజు, మరువాడ ఈశ్వరరావు, అంబేద్కర్ భవన్ చైర్మన్ బొడ్డు కళ్యాణ్ రావు దళితులను అనేక విధాలుగా సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. దళిత జాతికి ఇలాంటి నాయకుడు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం అనకాపల్లిలో కల్పించాలని, ఆయన అడుగుజాడల్లో నిజాయితీగా నిబద్ధతగా జాతి కోసం పనిచేసే వాళ్లు ముందుకు నడిచే విధంగా వెళ్తారని సంఘాల నాయకులు కోరారు. నిన్న జరిగిన సంస్మరణ సభకు వేలాదిగా వచ్చి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు వారి భార్య, పిల్లలను ఓదార్చారు. దాడి వీరభద్ర కుటుంబం మొత్తం అక్కడే ఉండివాళ్లకి ఎంతో భరోసాగా నిలబడ్డారు.వైసిపి అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ మనసారా భరత్ మాట్లాడుతూ ఇది నిజంగా ఒక గొప్ప వ్యక్తికే జరుగుతుందని రామారావు లేకపోవడం అనేది జిల్లా మొత్తం ఎంతోమంది కులాల ఆతీతంగా దుఃఖించారన్నారు. రామారావు చేసిన సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దాడి రత్నాకర్, కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కరరావు, పలక రవి, న్యాయవాది కుసుమ, కోరుబిల్లి పరి, మాజీ కౌన్సిలర్ తొత్తర అప్పారావు, తాడి రామకృష్ణ, దళిత సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలతో అగ్నిమాపక వారోత్సవాలు



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 :** పార్వతీపురం మన్యం జిల్లాలో మంగళవారం (ఏప్రిల్ 14) నుండి ఈ నెల 20వ తేదీ వరకు అగ్నిమాపక సేవల వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నాలుగు ప్రధాన కేంద్రాల పరిధిలో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.

**అమరవీరులకు నివాళి**

1944 ఏప్రిల్ 14న ముంబై పోర్టులో జరిగిన భారీ పేలుడు ప్రమాదంలో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి, అమరులైన అగ్నిమాపక సిబ్బంది జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఈ వారోత్సవాల ను నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో వారు చూపిన ధైర్యసాహసాలను స్మరించుకుంటూ, ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు సాగనున్నాయి.

**జిల్లా వ్యాప్తంగా**

పార్వతీపురం, పాలకొండ, గుమ్మలక్ష్మీ పురం, మరియు సాలూరు అగ్నిమాపక కేంద్రాల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు క్రింది కార్య క్రమాలు నిర్వహించ నున్నారు. అగ్నిప్రమాదాల నివారణపై నినాదాల తో కూడిన ప్రదర్శనలు. పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాలలో అగ్నిమాపక పరికరాలను ఎలా వాడాలో విద్యార్థులకు, సిబ్బందికి 'డెమో'ల ద్వారా వివరించనున్నారు. వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాల తనిఖీ.

**ప్రజల సమన్వయంతో**

ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తక్షణమే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని, నివారణ చర్యలలో అగ్నిమాపక సిబ్బందికి సహకరించాలని జిల్లా అగ్నిమాపక అధికారి కోరారు.

## రెండేళ్ల వయస్సు పిల్లలకు ఇంట బయట ఆట- ఆదారిత విద్యను అందివ్వాలి : కురుపాం సిడిపిఓ రజనీ దుర్గా



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** రెండేళ్ల వయస్సు లోపు పిల్లల లోనే మెదడు అభివృద్ధి చెందే కీలక దశ అని,అందుకే పిల్లలను ఇంటిలో బయట ఆట-అదారిత, ఆటలకు ప్రోత్సాహించాలని దీనివలన మెదడు చురుగ్గా పని చేస్తూ, శారీరక నైపుణ్యాలు మెరుగుపడతాయని కురుపాం ఐ.సి.డి.స్, సి.డి.పి.ఓ రజనీ దుర్గా తెలిపారు. సోమవారం కురుపాం మండల కేంద్రం లో గల 5 వ అంగన్ వాడీ కేంద్రాల్లో అవగహన కార్యక్రమం నిర్వహించారు. 2026,, 8 వ పోషణ పక్వాడా కార్యక్రమం ఈ నెల 23 వ తేదీ వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించ బడుతుందని తెలిపారు. తల్లి శిశు పోషణ ,0-3 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధి , 3-6 సంవత్స రాల బాలబాలికల ఆట ఆధారిత విద్య, తల్లి తండ్రులు మరియు సమాజం నిర్వహించాల్సిన పాత్ర ఏమిటో తెలియజేసారు. పిల్లల స్క్రీన్ టైం అంటే ఇంటిలో టివి లు మొబైల్ చూపించే సమయం తగ్గించాలని కోరారు. జంక్ ఫుడ్ వల్ల నష్టాలు, సాంప్రదాయ వంటలు ప్రోత్సాహించడం పై మాట్లాడుతూ ఆయల్ ఫుడ్ అధిక ఉప్పు వాడటం వలన అధిక రక్త పోటు, గుండె వ్యాదులు, అజీర్ణ సమస్యలు వస్తాయని తెలిపారు. ఆ స్థానంలో పరిశుభ్రమైన వాతా వరణం లో ..సాంప్రదాయ కరమైన వంట లు అందించాలన్నారు.అధిక బరువు ఊభకాయ సమస్యలు రావడం వలన మధుమేహ సమస్యలు వస్తాయని దానిక పోషక విలువలు కలిగిన ఆకు కూరలు ఇవ్వాలని కోరారు. అధిక చక్కర వాడటం వలన ఏకాగ్రత తగ్గుతుందని కనుక పిల్లల సంరక్షణపట్ల జాగ్రత్తలు వహించాలని పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో, సూపర్ వైజర్ రామలక్ష్మీ అంగన్వాడీ కార్యకర్త రాధా కుమారి, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## ఎండకు వానకి రక్షణ కవచం గొడుగు

**- తినే పుట్ట గొడుగు కూడా. గొడుగా లా ఉంటే ఎలా ఉంటుంది**



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఎండకు, వానకు రక్షణ కల్పించే గొడుగు వలే పుట్టగొడుగు ఒకటి ఉంది. ఆ గొడుగు చూడాలంటే మీరు పార్వతీ పురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీ పురం ఎం.పి.డి.ఓ క్వార్టర్స్ కి రావాల్సిందే.. సోమవారం ఉదయం ఈ అబ్బురపరిచే పుట్ట గొడుగు ప్రత్యక్షం కావడం తో ప్రజలు చూసేందుకు ఆసక్తిగా వస్తున్నారు. వానలతో వెలిసిన ప్రకృతి అద్భుతం..గొడుగు ఆకారంలో కనిపించినదే పుట్ట గొడుగు! వర్షాకాలం రాగానే ప్రకృతి తన అందాలను ఒక్కొక్కటిగా విప్పు తుంది. అలాంటి అద్భుతాల్లో ఒకటి తాజాగా గ్రామ పరిసరాల్లో కనిపిం చిన ఈ విశేషమైన పుట్ట గొడుగు. నేలపై నుండి మెల్లగా ఎదిగిన ఈ ప్రకృతి సృష్టి, నిజంగా ఒక చిన్న గొడుగు లాగానే కనిపిస్తూ చూసే ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పచ్చని నేల మధ్యలో తెల్లటి-గోధుమ రంగుల్లో మెరిసే ఈ పుట్ట గొడుగు, దాని పైభాగం విస్తరించి గొడుగు ఆకారాన్ని సంతరించు కుంది. పైకి చూసినప్పుడు వర్షం నుంచి కాపాడే చిన్న గొడుగు లా అనిపించే ఈ నిర్మా ణం, ప్రకృతి శిల్పకళకు అద్దం పడు తోంది. ఈ రకమైన పుట్టలు సాధారణంగా తడి నేల లో, వర్షాలు ఎక్కువగా పడే కాలంలో వేగంగా పెరుగుతాయని తెలిసిందే .స్థానిక ప్రజలు ఈ దృశ్యాన్ని చూసి ఆశ్చర్య పోతూ, ప్రకృతి అందాలను ఆస్వాది స్తున్నా రు. అయితే, అన్ని పుట్ట గొడుగులు తినదగినవి కావని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి వీటిని తినే ముందు జాగ్రత్తలు అవసరం. ప్రకృతి మనకు ఇచ్చే చిన్న చిన్న అద్భుతాలు కూడా ఎంత గొప్పవో గుర్తు చేసే ఈ పుట్ట గొడుగు, ప్రస్తుతంస్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## చూచుకొండలో ఉపాధి హామీ పనిచేస్తుండగా ఉపాధి కార్మికుడు మృతి



**మునగపాక , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మండలంలో గల చూచుకొండ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న వేతన దారుడు వీరా రాము 67 సోమవారం ఉపాధి హామీపనులకు వెళ్లారు. ఏనుగు కొండ సమీపంలో తోటి వేతనం దారులతో కలిసి పని చేస్తుండగా ఆయనకు హఠాత్తుగా గుండెపోటు వచ్చి మృతి చెందారు. ఉపాధి హామీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్న బీర రాము హఠాన్మరణం మరణం చెందడం తో తోటి వేతన కార్మికులతో పాటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనిపలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కారుణ్య నియమకాలు ద్వారా ఉద్యోగ ఉపాధి కల్పించాలి

**- జోనల్ కమిషనర్ కు వినతి పత్రం పత్రం అందజేసిన జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ**



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** అనకాపల్లి జీవీఎంసీ జోన్ పరిధిలో వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలని జీవీఎంసీ మున్సిపల్ ఎంప్లా యిస్ యూనియన్ ఏఐటీయూసీ కోన లక్ష్మణ్ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ చక్రవర్తికు వినతి పత్రం అందజేశారు. జీవీఎంసీ పరిధిలో ఆప్కోస్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పని చేసి పదవి విరమణ, మరణి ంచిన కార్మికులు స్థానంలో వారి కుటుంబం సభ్యులు అలాగే వారసులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ ఉపాధి కల్పించాలని జీవీఎంసీ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కోన లక్ష్మణ కోరారు. సోమవారం స్థానిక జోనల్ కమిషనర్ చక్రవర్తి కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పట్టణం జనాభా అనుగుణంగా పారిశుధ్య కార్మికులు సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఏఐటీ యూసీ నాయకులు వాయిబోయిన శేఖర్, సంఘం జోన్ అధ్యక్ష, కార్యదర్శిలు యర్రంశెట్టి అప్పలరాజు, బంగారి రవి కుమార్, నాయకులు నిమ్మకాయల నర్సింహా మూర్తి, ఎర్రంశెట్టి సుమన్, అజయ్, జ్యోతి, యల్లయ్య, అది శంకర్, నూక రత్నం, సునీల్, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కొండపల్లి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డొంకాడ



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా సోమవారం గజపతి నగరంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ తెలియ జేసారు. తనకు ఎంతో ఆప్తులని తనకు గ్రంథాలయ చైర్మన్ పదవి రావడానికి ,ఆయన చేసిన కృషి కి తాను ఎప్పుడూ ఋణపడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి తో మాట్లాడుతూ జిల్లా లో అసౌకర్యాలతో ఉన్న గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రభుత్వం తరపున సహకారం అందించాలని కోరినట్లు మంత్రి సానుకూలంగా స్పందించి నట్లు రామకృష్ణ తెలిపారు. ఉమ్మడి జిలాల్లో ఉన్న గ్రంథాలయ సమస్యలు పై మరో మంత్రి సంధ్యారాణి, ఎం.పి ఎమ్మెల్యే ల సహకారంతో త్వరలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, యువ మంత్రి లోకేష్ బాబుకి కలవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు అందరి నాయకుల సహకారం తో అవసరమైన నిధులు తీసుకువచ్చి ఖచ్చితంగా గ్రంథాలయాలకు కొత్త రూపు రేఖలు తీసుకువస్తామని చెర్మన్ రామకృష్ణ తెలిపారు.

## ఘనంగా ముగిసిన వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**పలువురు పెద్దలను సత్కరించిన జూపల్లి**



**ఎలమంచిలి, టౌన్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో శ్రీ ఊహలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న టీటీడీ మాజీ చైర్మన్ పప్పల చలపతిరావును,రాష్ట్ర రహదారుల అభివృద్ధి శాఖ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కోలుకులూరు విజయబాబు, యుత్తంశెట్టి సన్యాసినాయుడును ఫ్యాక్టరీ యజమాని జూపల్లి రామేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోన్నబత్తుల నాగేశ్వరరావు, యత్తంశెట్టి రాజు, వెంక నాయుడు, బొద్దపు రమణ, అప్పారావు, వెంకటస్వామి, ఫ్యాక్టరీ హెడ్ రామస్వామి,శ్రీనివాసరావు,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ప్రతినిధులకు ఘన సన్మానం

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** గత 5 ఏళ్లుగా వివిధ హోదాల్లో ప్రజల్లో ఉంటూ విశిష్ట సేవలందించిన మాజీ ప్రతినిధులందరికీ సోమవారం వైఎస్సార్ పార్టీ ఘనంగా సన్మానించింది. పార్వతీపురం మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు , కురుపాం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పాముల పుష్పశ్రీ వాణి ఆధ్వర్యంలో కురుపాం నియోజకవర్గ స్థాయిలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఎం.పి.పి., జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి మరియు సర్పంచ్ లుగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి మండల గ్రామాల అభివృద్ధి కి కృషిచేసారని పరీక్షిత్ రాజు పుష్ప శ్రీవాణి లు కొనియాడారు. పార్టీ పరంగా పరిశీలిస్తే చురుగ్గా పాల్గొంటు,గత ప్రభుత్వ కాలంలో సంక్షేమ పదకాలు అర్హులైన ప్రజలకు అందించే కీలక పాత్ర పోషించారని అన్నారు. త్వరలో రాబోతున్న స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతంకు కష్టపడాలని, రానున్నది తిరిగి వైఎస్సార్ ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. తిరిగి తమ ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలందించే అవకాశం పొందాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురైందని, ఎన్నికల హామీలు గాలికి వదిలేసిందన్నారు. ప్రజలు కుడా గత ,నేటి ,



ప్రభుత్వ పాలన చూసారని , సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు అందాలంటే వైఎస్సార్ జగన్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలని ముందుండి అడ్డుకట్ట వేయాలంటే గ్రామ స్థాయి నుండి సహకారం అవసరమని, ఎప్పటి వలే మీరు అందరూ మాకు అండగా ఉండాలని ఐక్యంగా ఉంటూ న్యాయ పోరాటం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ప్రతినిధులు తమకు అందిన సత్కారం కు అభినందనలు తెలిపారు. ఈ సత్కారం తమకు మరింత బాధ్యతలును తెలియజేసిందని , పార్టీ బలోపేతం కు , తద్వారా ప్రజలకు మంచి జరిగేందుకు శత్రుచర్ల నాయకత్వంలో పని చేస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా శ్రీ పెంటమాంబ అమ్మవారి మారు వారం పండుగ



**గాజువాక , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పెదగంట్యాడ నేల్లిముక్కు గ్రామపంచాయతీ ప్రజల ఆరాధ్య దేవత భక్తుల ఇలవేల్పు శ్రీ పెంటమాంబ అమ్మవారి మారు వారం పండుగ సోమవారం ఘనంగా జరిగింది. సోమవారం వేకువజా మునుండే భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు మంచినీరు, మజ్జిగ, పులిహోర ప్రసాదాలు అందించారు. సాయంత్రం అమ్మవారి ఆల య ఆవరణ లో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ డైరెక్టర్లు గోందేశీ మహేశ్వర రెడ్డి,పులి రమణారెడ్డి, గోందేశీ అప్పల రెడ్డి, సత్యారావు, యేల్లేటి శ్రీనివాస రావు, కె ఎన్ రెడ్డి, మొల్లి రమణ, గంట్యాడ పైడిరాజు లతోపాటు ఆలయ కమిటీ కోశాధికారులు పెట్ట కుంచా రావు,పాల అప్పారావు, ముదుర్తి శ్రీరామ్మూర్తి ఆలయ కమిటీ సభ్యులు గోవిందరెడ్డి,అప్పలరెడ్డి, అప్పలనాయుడు, గోందేసి రమణ, పైడిరెడ్డి, రమణ లతో పాటు దొడ్డి పెద్దలు ఈ పండగ కార్యక్రమాలలో పాల్గొన్నారు

## బిజేపి జనతా వారధి ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం : డా.కేఎన్ఆర్



**గాజువాక , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సోమవారం ఆయా జిల్లాల అధ్యక్షులు జనతా వారధి కన్వీనర్ల ఆద్వర్యంలో జనతా వారధి కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది. అందులో భాగంగా సోమవారం విశాఖ జిల్లా అధ్యక్షుడు పరశురాం రాజు, జనతా వారధి కన్వీనర్ పొలిమేర శ్రీనివాస్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి పలువురు ప్రజల సమస్యలను వినతి పత్రాల ద్వారా స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రతి శుక్రవారం తమ పార్టీ కార్యాలయంలో తెలుసుకొని వాటిని సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు బిజేపి మరింత చేరువ అయిందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్ పై బొత్స , ధర్మాన గత వ్యాఖ్యల పై ఫ్లెక్సీలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 :** వైఎస్ జగన్ గురించి గతంలో బొత్స సత్యనారాయణ , ధర్మాన ప్రసాదరావు చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలను గుర్తు చేస్తూ టీడీపీ పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లా లో ఫ్లెక్సలు ఏర్పాటు చేశారు. వీటిని పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయడు ,శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పార్టీ నాయకులు మరియు ప్రజలతో కలిసి తిలకించారు. అదేవిధంగా గతంలో జగన్ గురించి మాట్లాడుతూ చేసిన తీవ్ర ఆరోపణల వీడియోలను ప్రదర్శించారు. తదుపరి పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి నాయకులు చేస్తున్న ఊసరవెల్లి ఆరోపణలను ప్రజలు నమ్మరని, అందుకే మీగురించి ప్రజలకు మరోసారి గుర్తు చేయడం జరిగిందని అన్నారు.

## అరకులోయలో బిఎస్ఎన్ఎల్ సేవలు మెరుగుకు చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్సీ కుంభా రవిబాబు

### డిగ్రీ కళాశాల వద్ద కొత్త సెల్ టవర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



**అరకులోయ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** అరకులోయ డుంబ్రిగూడ మండలంలో మొబైల్ మరియు ఇంటర్నెట్ అనుసంధాన సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం విలేకరులకు ఓ ప్రకటన విడుదల చేసిన ఎమ్మెల్సీ రవిబాబు మాట్లాడుతూ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) సేవలను సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయనవిజ్ఞప్తిచేశారు. అరకులోయ మండలంలోని రవ్వలగుడ పరిధిలోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు పానిరంగిని సమీపంలో ఇటీవల మహిళల కోసం న్యూ మోడల్ డిగ్రీ మహిళ కళాశాల ( వసతిసదుపాయంతో) ప్రారంభిం చబడినట్లు ఆయన పేర్కొన్నారు. గిరిజన మరియు మారుమూల ప్రాంతాల విద్యార్థినులకు ఉన్నత విద్యఅందించడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తున్నదని చెప్పా రు. అయితే, ఆ ప్రాంతంలో నెట్‌వర్క్ మరియు ఇంటర్నెట్ సదుపాయం అస్తవ్యస్తంగా ఉండటంతో ఆన్‌లైన్ విద్య, ఇ–లెర్నింగ్ కార్యక్రమాలు మరియు పరిపాలనా వ్యవహారాలు తీవ్రంగాప్రభావితమవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా డుంబ్రిగుడ మండలంలోనికమలబంధ,కరకవలస, కొత్రగొంది, చమండపాడు, కిరిడివలస,మొర్రిగుడ,నువ్వగుడ, గొందివలస, టెక్కిలిబిడ్డ తదితర గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ఉన్నప్పటికీ వాటి ద్వారా బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులో లేవని ఎమ్మె ల్సీ ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల స్థానిక ప్రజలు డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీలు, విద్య మరియుఆరో గ్య సేవల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారాని కివెంట నేబిఎస్ఎన్ఎల్ ఉన్నతాధి కారులు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాం డ్ చేశారు. అలాగే డుంబ్రిగుడ మండలంలోనిప్రవస్తుత బిఎస్ఎన్ఎల్ టవర్లలో ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడం మరియు రవ్వలగుడ,పానిరంగిని సమీపంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల వద్ద కొత్త సెల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధి కారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్మెల్సీ రవిబాబు కోరారు.

## పేద కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ప్రజలకు సేవ చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎమ్మార్ఎఫ్) ఒక వరంలా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో, 28వ వార్డుకు చెందిన లంక వరలక్ష్మి అనే మహిళకు మంజూరైన 65,594 రూపాయలవిలువైన సీఎమ్మార్ ఎఫ్ చెక్కును ఆమె కుమారుడు లంక మహేష్‌కు స్పీకర్ అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పి.ఓ.టి ఉత్తర్వులు అమలు చేయండి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 :** విజయనగరం పురపాలక పరిధిలోని 31వ వార్డ్ ధర్మపురి ఎస్.నెంబర్ 86లో 1,2,3,4,5 గయాలుకు చెందిఇన ప్రభుత్వ భూమి 3.77. ఎకరాలు భూమి గతంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ అయింది. దానిపై అన్యాక్రంతమయిన ఆ భూమిని స్వాధీనం చేసుకకుని పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగిందని పట్టణ బడుగు, బలహీన వర్గాల సంక్షేమ సంఘం అద్యక్షులు రెడ్డినారాయణ తెలిపారు. సదరు భూమిని తహసీల్దారు పరిశించి అమ్మివారికి, కొన్నవారికి నోటీసులు ఇచ్చారు. సదరు ఆక్రమణదారులు కోర్టుకు వెళ్ళినా ఫలలితం దక్కలేదు. చివరికి తాహసిల్దార్‌కు మరలా ఆ వివాదం వచ్చింది. దాంతో మరలా పరిశీలించి చివరకు పిఓటి క్రిందే ఉన్నట్టు గుర్తించారు. ఆ స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు కడతారని ప్రచారం జరగడంతో క్కడ నివాసితులు..ఆ భూములను ఇళ్ళ స్థలాలకు ఇవ్వాలని కోరుతున్నారు. ఈమేరకు సోమవారం వారు జిల్లా గ్రీవెన్స్ సెల్‌లో పట్టణ బడుగు, బలహీన వర్గాల సంక్షేమ సంఘం నుంచి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు రెడ్డినారాయణతోపాటుసిగడం శ్రీనివాసరావు, డి.సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమం

**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారం తిని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాసన పక్వాడ కార్యక్రమం ఈనెల 9నుంచి 23వ తేదీ వరకు అంగన్వాడి ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సెక్టార్ సూపర్వైజర్ రమ్య తెలిపారు. ఎలమంచిలి పట్నంలో 10, 14 అంగన్వాడి సెంటర్లో సోమవారం ఈ పక్వాడ కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రులకు పిల్లలకి ఎటువంటి ఆహారం ఇవ్వాలని, రోడ్డుపైనున్న ఫాస్ట్ ఫుడ్లు, జంక్ ఫుడ్స్ ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు చిన్న తల్లి,రత్నం, ఆరోగ్య కార్యకర్తలు, నాసా కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్ వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు 334 వినతులు అందజేత



**విశాఖ సిటీ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పీజీఆర్ఎస్ వేదికగా ప్రజల నుంచి వచ్చిన వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, సంతృప్తికర రీతిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ సమీక్షలో ఆయన అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారు తో సంబంధిత అధికారులు నేరుగా మాట్లాడాలని సూచించారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు చెప్పిన సమస్యలను సావధానంగా విన్నారు. చర్యలపై సంబంధిత అధికారులకు తగిన విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 334 వినతులు నమోదయ్యాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 59, జీవీఎంసీకు చెందినవి 83, పోలీస్ శాఖకు చెందినవి 23, ఇతర శాఖలకు చెందినవి 169 వినతులు ఉన్నాయి. పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వర నాయుడు, ఏడీసీ సత్యవేణి ప్రజల నుంచి వినతులు స్వీకరించగా, రెవెన్యూ క్లినిక్ లో ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

# 2029 నాటికి పేదలందరికీ సొంతిళ్లు

- చింతపల్లిలో ముమ్మరంగా పీఎంఏవై 2.0 ఇళ్ల నమోదు
- అర్హులు సద్వినియోగం చేసుకోవాలి
- టీడీపీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు గాంధీ పడాల



**చింతపల్లి , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని పేదవాడు ఉండకూడదన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగా చింతపల్లి మండలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ఇళ్ల నమోదు ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని టీడీపీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు గాంధీ పడాల ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా నాయకులు, అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పీఎంఏవై 2.0 పథకం కింద చింతపల్లి మండలంలో మొత్తంగా 4,358 మంది కొత్త లబ్ధిదారులను గుర్తించినట్లు గాంధీ పడాల వెల్లడించారు. వివిధ సాంకేతిక, ఇతర కారణాల వల్ల కేవలం 126 మంది మాత్రమే ఈ దఫా లబ్ధి పొందలేకపోయారని తెలిపారు. చింతపల్లి పంచాయతీ పరిధిలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పత్రాలను పెసా కార్యదర్శి ముత్యం సత్యనారాయణ, 135వ బూత్ కన్వీనర్ ముత్యం చిన్నబాబులతో కలిసి ఆయన సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ అధికారి రమణబాబు మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటివరకు 357 మంది లబ్ధిదారులు తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన వారు కూడా వీలైనంత త్వరగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, ఉపాధి హామీ (జాబ్) కార్డు పత్రాలతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాల వివరాలు ఇచ్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పోస్టల్ అకౌంట్ లేదా ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారు, వాటికి బదులుగా ప్రత్యామ్నాయ బ్యాంకు ఖాతాలను అందజేయాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ఆంధ్ర బ్యాంక్‌కు చెందిన కొత్త అకౌంట్ నెంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌తో కూడిన పాస్ బుక్ జిరాక్స్‌ను ఇస్తే ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గాంధీ పడాల కోరారు.

# నేడే నాతవరం పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం

- హోం మంత్రి, శాసనసభాపతి, ఇద్దరు మంత్రులు, ఎంపీ డీజీపీలు రాక



**నాతవరం, ఏప్రిల్ 13 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా, నాతవరం మండలం నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించడానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్,డిజిపి హరీష్ కుమార్ గుప్తా వస్తున్నట్లు నాతవరం మండలం టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, తాండవ జలాశయం ఛైర్మన్ కరక సత్యనారాయణ లు తెలియజేశారు. 14-4-2026 అనగా మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభం జరుగుతుందని, కావున మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి టిడిపి,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలియజేశారు.

# కలెక్టర్ కు వినతి



**గాజువాక , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు విశాఖ జిల్లా కలెక్టర్ ని కలిసి జిల్లాలో ఉన్న వా,జా,నా,దీజ హాస్టల్ లో సరైన వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు పరశురాం రాజు , జనతా వారధి కన్వీనర్ పాలిమేర శ్రీనివాసరావు,రాష్ట్ర మీడియా పేనలిస్ట్ దా కరణంరెడ్డి నరసింగరావు,మండల అధ్యక్షులు చేబ్రోలు అశోక్,శ్రీనివాస్ తదితరులు.

# ఎండో బ్రాంకియల్ అల్ట్రా సౌండ్ మెషీన్ ప్రారంభం



**ఒకటి తరువాయి** అనంతపురంలో కూడా కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్లను పూర్తి చేసి క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా కృషిహా చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ఎన్టీఆర్ వైద్య సేవ కింద నిధులను భారీగా పెంచడం జరిగిందని. గతంలో 6 లక్షల రూపాయలుగా ఉన్న చెల్లింపులు ఇప్పుడు 3 కోట్ల 76 లక్షలకు పెరిగాయన్నారు. దీనిని బట్టి ప్రభుత్వ ఆసుపత్రుల పై, డాక్టర్ల పై ప్రజల లో నమ్మకం పెరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు రోజులకు ఒక కొత్త దయాలసిస్ మిషన్ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దయాలసిస్ మిషన్ల సంఖ్యను 550 నుండి 725కు పెంచి కిడ్నీ బాధితులకు భరోసా

కల్పిస్తున్నామన్నారు

త్వరలోనే ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించేలా 'యూనివర్సల్ హెల్త్ స్కీమ్'ను అమలు చేయబోతున్నామని, ఇంతటి భారీ స్థాయిలో ఉచిత వైద్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌హా మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ పరికరాన్ని సమకూర్చిన ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ముఖ్యంగా ఆరోగ్య రంగంలో విశాఖపట్నం ఆదర్శంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కొత్త పరికరం ద్వారా పల్మనరీ మెడిసిన్ విభాగంలో విశాఖ మరో మైలురాయిని సాధించిందన్నారు. ఈ సదుపాయాన్ని సమర్థవంతంగా వినియోగించి, అధిక సంఖ్యలో పరీక్షలు, చికిత్సలు నిర్వహించి, ఉత్తమ పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, సిఎస్ఆర్ ద్వారా మరిన్ని వనరులను సమీకరించి ఆసుపత్రుల్లో అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు జిల్లా పరిపాలన కృషి చేస్తుందని తెలిపారు. ఇందుకోసం వైద్యులు, సంబంధిత సంస్థలు తమ అవసరాల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాల ద్వారా విశాఖపట్నాన్ని గ్లోబల్ నగరంగా మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలోహా ఎన్టీఆర్వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్,రవి కుమార్ ,డా. పుల్లారావు,చెస్ట్ హాస్పిటల్ సూపరింటెండ్ సునీల్ కుమార్,ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యారాణి, కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.జగదీశ్వరరావు, డా.రమేష్,ఇతర వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన శిక్షణ తరగతులు నేటితో ముగింపు



**మాకవరపాలెం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలంలో గత మూడు రోజులుగా నిర్వహించిన జనగణన శిక్షణ తరగతులు నేటితో విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ మరియు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్వోలు, సర్వే సిబ్బందికి జనగణన ప్రక్రియ, డేటా సేకరణ విధానం, ప్రజలతో వ్యవహరించే తీరుపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయడం, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించడం ఎంతో ముఖ్యమని అధికారులు సూచించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ శిక్షణలో సిబ్బంది చురుకుగా పాల్గొని అనేక అంశాలపై స్పష్టత పొందారు. భవిష్యత్తులో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## జన గణన సిబ్బందికి తప్పుడు సమాచారం ఇస్తే జైలు శిక్ష : తాసిల్దార్ అంబేద్కర్



**రావికమతం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** జనగణన మొదటి దశలో భాగంగా ఇంటి సర్వేలో యజమానులు తప్పుడు సమాచారం ఇస్తే జైలు శిక్ష తప్పదని తాసిల్దార్ అంబేద్కర్ హెచ్చరించారు. రావికమతం మండలంలో జనగణన నిర్వహించే సిబ్బందికి ఇంటి సర్వేపై అవగాహనకు రావికమతంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనీలు, సర్వే సిబ్బంది సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా గృహ యజమానులతో తాసిల్దార్ మాట్లాడుతూ జనగణన లో భాగంగా మొదటి దశగా సిబ్బంది అన్ని నివాస గృహాలను ఆన్లైన్లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ డిజిటల్ సర్వేలో ప్రభుత్వం రూపొందించిన 33 ప్రశ్నలకు ఇంటి యజమాని సమాధానం ఇవ్వాలని సూచించారు. ఈ క్రమంలో తప్పుడు సమాచారం ఇస్తే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు. డిజిటల్ సర్వేలో జనగణ సిబ్బందికి క్షేత్రస్థాయిలో ఎదురైన సందేహాలను మాస్టర్ ట్రైని జి. నాగేశ్వరరావు నివృత్తి చేశారు

## ఉయ్యాలలో ఇరుక్కుపోయి చిన్నారి మృతి




**డుంబ్రిగుడ , ఏప్రిల్ 13 (మనసులో మాట)** : మండలం లోని సాగర పంచాయతీ మారుమూల కొదోంజొల గ్రామానికి చెందిన సోకేలి మాధవి(11) అనే చిన్నారి ఆదివారం ఉదయం 11గంటలకు ఉయ్యాల ఊగుతూ ఇరుక్కుపోయి మృతి చెందిన విదారకరమైన సంఘటన. మృతురాలి చిన్నారి తల్లి మూడు నెలల పసికందును చిన్నారి చేతిలో పెట్టి లాలించాలని గెడ్డకు వెళ్లింది. ఈ క్రమంలో తమ్ముడిని లాలించి నిద్రబుచ్చి ఉయ్యాల ఊగుతూ ప్రమాదవశాత్తు ఇరుక్కుపోయి మృతి చెందిందని చిన్నారి తండ్రి లోకిరాం బోరున విలపించారు వ్యవసాయ పనులు కావడంతో గ్రామంలో ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో చిన్నారిని కాపాడలేని పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు తెలిపారు. మృతి చెందిన చిన్నారి కొసొంగుడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అయిదో తరగతి చదువుతోంది. చిన్నారి మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకుంది

## ఎస్.రాయవరం లో పోషణ పక్వాడ్ ర్యాలీ



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** బిడ్డ పుట్టినప్పటి నుండి 0 – 6 సంవత్సరాల వరకు కీలక దశని తల్లిదండ్రులు ఆ దశలో బిడ్డ పై శ్రద్ధ చూపాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కె. వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఎస్ రాయవరంలో పోషణ పక్వాడా ర్యాలీ నిర్వహించారు. 0 నుండి 6 సంవత్సరాల మధ్య మెదడు ఎదుగుదల 90 శాతం ఉంటుందని, ఆ సమయంలో మొబైల్ వంటివి వాడకం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కే.దేవి,వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు,మాజీ వైస్ ఎంపీపీ కొణతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ రెడ్ క్రాస్ లో నూతన పరికరాల డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

**- ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**
**- పేదలకు తక్కువ ధరలో ఆధునిక వైద్య పరీక్షలు**



**విశాఖ సిటీ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పేద మరియు మధ్య తరగతి ప్రజలకు సరసమైన ధరల్లో ఆధునిక వైద్య పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. గెయిల్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద విశాఖపట్నంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో అత్యాధునిక వైద్య పరికరాలను డయాగ్నొస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ జంక్షన్ వద్ద గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఏర్పాటు చేసిన డయగ్నోస్టిక్ సెంటర్ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రక్తదాన సేవల ద్వారా వేలాది మంది ప్రాణాలను కాపాడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఇప్పుడు ఆధునిక వైద్య పరీక్షలను కూడా తక్కువ ఖర్చుతో అందించడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. తలసేమియా బాధితులకు నిరంతరం రక్తం అందిస్తూ సేవలందిస్తున్న ఈ సంస్థ మరింత విస్తృత సేవల దిశగా ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు ఈ డయాగ్నోస్టిక్ సేవలు ఎంతో ఉపయోగకరమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో సమగ్ర మార్పులు తీసుకువస్తూ ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వంతో పాటు పలు సంస్థలు ప్రజల ఆరోగ్య రక్షణలో భాగస్వామ్యంగా నిలుస్తున్నాయని, ఆరోగ్య శాఖను మరింత పటిష్టం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రక్తదానం పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు మాట్లాడుతూ, కొత్తగా ఏర్పాటు చేసిన పరికరాల ద్వారా థైరాయిడ్, సంతానోత్పత్తి, క్యాన్సర్ స్క్రీనింగ్, హెపటైటిస్ వంటి అంటువ్యాధుల నిర్ధారణ పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు, ఈసీజీ, ట్రెడ్‌మిల్, లివర్ ఫంక్షన్, మూత్రపిండాల పరీక్షలు, రక్తంలో చక్కెర స్థాయి పరీక్షలు, అల్ట్రాసౌండ్ వంటి పలు సేవలను ఖచ్చితత్వంతో, తక్కువ ధరలకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశాఖ జిల్లా చైర్మన్ సి. బాల సతీష్, వైస్ చైర్మన్ మురళీ కృష్ణ పట్నాయక్, ట్రెజరర్ గుడివాడ ప్రసాదరావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నరవ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



# రేగ-పుణ్యగిరి రహదారి పనులు చేపట్టాలి : ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు



**శృంగ వరపుకోట , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** శృంగవరపుకోట లోని “రేగ–పుణ్యగిరి రోడ్డు పనులు తక్షణమే ప్రారంభం కాకపోతే, స్వయంగా నేనే బాధితులతో కలిసి నిరసనలో కూర్చుంటాను” అని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు స్పష్టం చేశారు. సోమవారం శృంగవరపుకోట మండల పరిషత్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన శిబిరాన్ని ఆయన సందర్శించి, ఆందోళనకారులకు మద్దతు ప్రకటించారు. రోడ్డు పనుల జాప్యంపై సీపీఐ చేస్తున్న నిరసన వద్దకు చేరుకున్న ఎమ్మెల్సీ, వెంటనే అక్కడి నుంచే కాంట్రాక్టర్ మరియు అధికారులతో మాట్లాడారు. రేపటి నుంచే పనులు ప్రారంభించాలని, అందుకు కావాల్సిన యంత్ర సామగ్రిని బుధవారం నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కలిసి ఈ రోడ్డు పనులను ప్రారంభించినప్పటికీ, కొంత పని చేసి మధ్యలోనే వదిలేశారు. గతంలో ఒకసారి ధర్నా చేసినప్పుడు వారం రోజుల్లో పని పూర్తి చేస్తామని అధికారులు చెప్పినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారకపోవడంతో సీపీఐ మళ్లీ ఆందోళనకు దిగింది. ఒకవేళ గురువారం నాటికి పనులు మొదలుకాకుంటే తానే స్వయంగా నిరసనలో భాగస్వామి అవుతానని ఎమ్మెల్సీ తెలిపారు. సీపీఐ నాయకులతో ఆందోళనను విరమింపజేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ రాష్ట్ర కమిషనర్ ను కలిసిన ఏపీ ప్రాసిక్యూషన్ రాష్ట్ర డైరెక్టర్



**విశాఖపట్నం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** విశాఖ పట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి. సింహాచలం నాయుడుని ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ రాష్ట్ర డైరెక్టర్ బైరా రామకోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమావేశానికి సంబంధించిన ముఖ్యాంశాలను ఆయన వివరంగా తెలియజేశారు. సమావేశంలో న్యాయవ్యవస్థలో ప్రజలకు సమర్థవంతమైన న్యాయసేవలు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పనితీరులో నాణ్యత పెంపు, కేసుల వేగవంతమైన పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. అలాగే న్యాయపరమైన వ్యవహారాల్లో పారదర్శకత, బాధ్యతాయుత విధానాల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ మర్యాదపూర్వక భేటీలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ హమీద్, జిల్లా ప్రధాన న్యాయస్థానం ఇన్‌చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. రామ్మూర్తి నాయుడు, జిల్లా కోర్టుల అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ కన్నూరు అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి డ్రాగన్ బోట్ పోటీలలో విశాఖ జట్టు నాలుగో స్థానాన్ని కైవసం



**విశాఖ సిటీ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి డ్రాగన్ బోట్ పోటీలలో విశాఖపట్నం జట్టు తొలిసారిగా పాల్గొని ప్రతిభ కనబరిచింది. సీనియర్ జట్లతో సమానంగా పోటీపడి కేవలం 6 సెకన్ల తేడాతో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా క్రీడాకారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇది తమకు అద్భుతమైన అనుభవంగా నిలిచిందని తెలిపారు. పరిమిత వనరుల మధ్య కూడా ఇంత మంచి ప్రదర్శన ఇవ్వడం తమకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని అన్నారు. జిల్లా జలక్రీడల కోచ్ వి.దాసారావు మాట్లాడుతూ, విశాఖపట్నంలో డ్రాగన్ బోట్లు లేకపోయినా 14 మంది క్రీడాకారులతో పోటీపడవలసి వచ్చిన పరిస్థితిని వివరించారు. క్రీడాకారుల కొరత కారణంగా కేవలం 8 మందితోనే సరైన ప్రాక్టీస్ లేకుండా పోటీలో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ, 14 మంది జాతీయ స్థాయి క్రీడాకారులతో పోటీ పడి కేవలం 6 సెకన్ల తేడాతో వెనుకబడటం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. విశాఖపట్నం క్రీడాకారులకు సరైన సదుపాయాలు, ముఖ్యంగా డ్రాగన్ బోట్లు అందించి సమగ్ర శిక్షణ ఇవ్వగలిగితే, వారు అంతర్జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించే సామర్థ్యం కలిగి ఉన్నారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులందరినీ కోచ్ అభినందించి, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాయకింగ్ కనోయింగ్ ప్రెసిడెంట్ బలరాం నాయుడు మాట్లాడుతూ వైజాగ్ క్రీడాకారులుహా అద్భుతమైన ప్రదర్శన చేసారని వీరికి డ్రాగన్ బొట్లో ప్రాక్టీస్ చేయిస్తే అంతర్జాతీయ స్థాయిలో పతకాలు పంట పండిస్తారని అన్నారు. జిల్లా డి.ఎస్.డి.ఓ జూన్ క్రీడాకారులని అభినందించారు.

# ఆర్.పి ల వేతనాలు పెంచి బకాయి జీతాలు చెల్లించాలి

## జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన



**కంచరపాలెం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** తక్షణమే ఆర్. పి లకు వేతనాలు పెంచి, 4 నెలల బకాయి జీతాలు చెల్లించాలని ఏపీ మెప్మా ఆర్ పి ఉద్యోగుల యూనియన్ (సిఐటీయూ) గౌరవ అధ్యక్షులు పి. మణి డిమాండ్ చేశారు. ఏపీ మెప్మా ఆర్ పి ఉద్యోగుల యూనియన్ సిఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఉదయం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆర్పీలు ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆర్పీలపై పనిభారం ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని, అందుచేత పని భారం తగ్గించాలని కోరారు. అదే విధంగా విధి నిర్వహణలో చనిపోయిన ఆర్.పి జయలక్ష్మి కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్పీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో వారంతా ఇబ్బందులు గురవుతున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వ స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్పీలు పాల్గొన్నారు.

# పత్రిక పఠనం ద్వారా జ్ఞానం పెంపొందుతుంది : కంచర్ల మీడియా సేల్స్ ప్రమోటర్స్



**హుకుంపేట , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మండల కేంద్రంలో కంచర్ల మీడియా 'మనసులో మాట' సంచలన తెలుగు దినపత్రికను సోమవారం కంచర్ల మీడియా సేల్స్ ప్రమోటర్స్ చదివారు. ఫీల్డ్ పనులు ముగిసిన అనంతరం ఖాళీ సమయంలో పత్రికను చదవడం ద్వారా తమ జ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మనసులో మాట పత్రిక అద్భుతమైన పేజీలు, ఆకర్షణీయమైన కలర్‌తో పాటు రెండు రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యమైన వార్తలను సులభంగా ఒకే పత్రికలో అందించడం విశేషం. సమాజంలో జరుగుతున్న పరిణామాలను స్పష్టంగా తెలియజేసే విధంగా పత్రిక ఉండటం చాలా ఆనందదాయకం. ప్రతి ఒక్కరూ రోజూ పత్రిక చదివే అలవాటు పెంచుకోవాలి," అని పేర్కొన్నారు.

# ఆర్‌టీఐ చట్టం ప్రజలందరికీ వజ్రాయుధం

**- ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్ సింహాచలం నాయుడు**
**- చట్టం పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**



**విశాఖ సిటీ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఆర్‌టీఐ యాక్ట్ అనేది ప్రజలందరికీ వజ్రాయుధం లాంటిదని ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్ పరవాడ సింహాచలం నాయుడు అన్నారు. హొ విద్యార్థులు ఈ యాక్ట్ పై అవగాహన పెంచుకోవాలని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్ గా నియమితులైన పరవాడ సింహాచలం నాయుడును మద్దిలపాలెంలో గల ఎలయన్స్ కాలేజ్ లోని సింహాద్రి టిఎంటి, ఎలయన్స్ కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్, హోటల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింహాచలం నాయుడు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం పై అవగాహన పెంచు



కోవాలని సూచించారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ జిల్లా అగ్నిమాపక అధికారి సీహెచ్.కృపావరం మాట్లాడుతూ ఆర్‌టీఐ ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి,హొ అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని తీసుకొస్తుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన సమాచారాన్ని కోరితే దానిని సకాలంలో అందించడం ద్వారా పరిపాలనలో విశ్వసనీయత మరింతగా మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా ఈ యాక్ట్ పై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ పైలా సన్నీబాబు, ఉత్తరాంధ్ర బీసీ వెల్ఫేర్ అధ్యక్షుడు నరవ రాంబాబు, శ్రీ లక్ష్మీ ప్రసన్న సర్వీసెస్ సీఈవో కలమాటి దేవేంద్ర రాజు మాట్లాడుతూ ప్రజలందరూ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణం గా అదనపు అర్హతలు సాధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు ఎలయన్స్ కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్, హోటల్ మేనేజ్మెంట్ చైర్మన్ కొల్లా సతీష్ కుమార్, హిమ హ్యుమానిటేరియన్ చైర్మన్ బి.ఎన్.మూర్తి, హిమ వ్యవస్థాపక కార్యదర్శి టీ.వీ.డి. దాస్, నర్సింగ్ ఆఫీసర్ కుప్పిలి మణి, విజేత హాస్పిటల్ ఎండి డాక్టర్ కె.కుర్మానాథ్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, జాతీయ కోడి గ్రుడ్ల సమన్వయ సభ్యులు భరణికాన రామారావు, అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారి సందీప్, విజయబాబు, అడ్వకేట్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# మునగపాక లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్టు



**మునగపాక , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మండల కేంద్రం మునగపాక గ్రామంలో చికెన్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తులు అదే షాపులో పేకాట ఆడుతూ దొరికిపోయారు. స్థానిక పోలీసులు తెల్లవారు 4:30 కు సంఘటన స్థలాన్ని చేరుకొని వారిని అదుపులో తీసుకొని 35 వేల ఒక వంద రూపాయలు నగదునుస్వాధీనం చేసుకున్నారు. తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన ముగ్గురు, చోడవరం గ్రామానికి చెందిన ఒకరు ఈ పేకాటలో దొరికారు. స్థానిక హెడ్ కానిస్టేబుల్, రైటర్ ధనరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కుట్లు చప్పుడు కాకుండా పలు గ్రామాల్లో పేకాట ఆడుతున్న శిబిరాలపై పోలీసుల దేగకుర్ను ఎప్పుడూ ఉంటుందని ధనరాజ్ హెచ్చరించారు.

# రాముని పేరిట కూటమి రాజకీయాలు

**వైసీపీ పై బురద జల్లేందుకే అట్టహాస నిమజ్జనం : చిన్న శ్రీను కౌంటర్ ఎదురుదాడి**

**విజయనగరం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లేందుకే రామతీర్థం కోదండ రాముని విగ్రహం నిమజ్జనాన్ని కూటమి ప్రభుత్వం అట్టహాసంగా చేసిందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనువాసరావు(చిన్నశ్రీను) ధ్వజమెత్తారు. కోదండ రాముని విగ్రహాన్ని నిమజ్జనం చేసే కార్యక్రమాన్ని సోమవారం రామతీర్థంలో కూటమి నేతలు అట్టహాసంగా చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు నాటి వైసీపీ ప్రభుత్వం ఆలయాలపై దాడులు చేసిందన్న విమర్శనాత్మక వ్యాఖ్యలపై చిన్నశ్రీను అంతే ధీటుగా కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధి కోసం చేసిన కుట్రలో భాగమే ఈ అట్టహాస నిమజ్జన కార్యక్రమమని చిన్న శ్రీను అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఎంతో ముఖ్యమైన రామతీర్థం సీతారాముల ఆలయ ప్రతిష్ఠను పెంచేలా నాటి తమ వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో అనేక విధాలైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. జన సంచారానికి దూరంగా కొండపైన కోదండ రాముని శిరస్సును ఛేదించిన ఘటనను చిన్నశ్రీను ప్రస్తావిస్తూ ఆనాడు జరిగిన ఘటనను తమ రాజకీయ కుట్రకు వేదికగా చేసుకున్న తెలుగుదేశం పార్టీ నాటి వైసీపీ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు అనేకం చేసిందని ధ్వజమెత్తారు. దోషులు ఎవరో తేలాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ ఘటనపై కేసులు నమోదు చేసి, లోతుగా దర్యాప్తు చేసిందని గుర్తు చేశారు. అయితే ఆ ఘటనకు ప్రధాన కారకుడుగా భావించి పోలీసులు ఒక వ్యక్తిపై అభియోగపత్రం నమోదు చేసిన విషయాన్ని ఉటంకించిన చిన్నశ్రీను అటువంటి నిందుతునికి క్లీన్ చిట్ ఇచ్చి కూటమి ప్రభుత్వం రాగానే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 5 లక్షల రూపాయల సాయం అందించారని చిన్న శ్రీను తప్పుబట్టారు. నిందితుడుగా పేర్కొన్న వ్యక్తికి భారీ నగదు నజరానాగా ఇచ్చిన విషయం బుద్ధి కూటమి ప్రభుత్వానిది కాగా, ఘటన జరిగిన కొద్ది నెలల్లోనే అన్ని మౌలిక వసతులతో కొండపై ఆలయ పునర్నిర్మాణం జరిపి నూతన విగ్రహ ప్రతిష్ఠ చేసి భక్తుల మనోభావాలను కాపాడిన ఘనత నాటి తమ వైసీపీ ప్రభుత్వానిదని చిన్న శ్రీను పేర్కొన్నారు. అంతేకాకుండా ఆ తర్వాత జరిగిన సీతారాముల కళ్యాణాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించిన ఘనత కూడా తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలోనే ఆలయాల కూల్చివేత, ప్రముఖ ఆలయాల్లో అపచారాలు వంటి ఘటనలు జరుగుతూ భక్తుల మనోభావాలతో రాజకీయ మంటలు వేసుకుని ప్రభుత్వ పెద్దలు సంబరాలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇన్నీ చేసి ఇప్పుడు వైసీపీపై బురదజల్లేందుకు విగ్రహ నిమ్మజ్జనం పేరుతో రాజకీయ లబ్ధికి కూటమి నేతలు పాకులాడుతున్నారని దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోనే అనేకమైన పవిత్ర నదులు ఉండగా, వాటిలో నిమజ్జనం చేసే అవకాశం ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వాటిని కాదని ఈ కార్యక్రమాన్ని కూడా వైసీపీపై దుష్ప్రచారం చేసే వేదికగా వాడుకోవడం వారి కుటిలత్వానికి అద్దం పడుతుందని చిన్నశ్రీను విమర్శించారు. ఇటువంటి చర్యలను ప్రజలు హర్షించరని పేర్కొన్నారు. రామతీర్థం అభివృద్ధి తమ వైసీపీ పాలనలోనే ఘనంగా జరిగిందన్న వాస్తవం ప్రజలకు తెలుసునని అన్నారు.

# వివో ఎ సమస్యలను పరిశీలించాలి

**చీడికాడ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** వివోఎల సమస్యలు పరిష్కరించాలని వెలుగు కార్యాలయం వద్ద ధర్నా చేసి అనంతరం, ఏపిఎంకి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ వివోఎలు కి బకాయిలు వేతనాలు ఇవ్వాలని, కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహాయక సంఘాలలో సభ్యులు ఏళ్ల తరబడి ద్వాక్రా సంఘాల ద్వారా పొదుపు ఋణ సదుపాయాలు ద్వారా బ్యాంకు లింకేజీతో వచ్చే ఋణాల ద్వారా వ్యవసాయ చిన్న వృత్తులు, వ్యాపారాలు చేసుకుంటూ డ్వాక్రా మహిళలు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరికి సేవ చేసే వివో ఎలుకి ప్రభుత్వాలు ఇచ్చిన అనేక హామీలను అమలు చేయాలని కోరుతున్నాము. ప్రభుత్వం వారు ఇటీవల గ్రూపు సభ్యులందరూ ఎఫ్ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా 80 శాతం సభ్యులు హాజరవ్వాలనే నిబంధన వలన సభ్యులందరికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డ్వాక్రా మహిళలు అత్యధిక మంది రోజువారీ కూలి పనులు చేసుకునేవారే. ఉదయాన్నే వెళ్లి రాత్రి ఇళ్లకు చేరుకుంటున్నారని,. కొంత మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి కొన్ని రోజులు పనులు చేసుకుని తిరిగి వస్తూన్నారని, కొంత మంది పట్టణాల్లో వివిధ పనులు చేసుకుంటూ నెలలో కొన్ని రోజులు తరువాత గ్రామాలకు వస్తారని. ఈ నేపథ్యంలో ఎఫ్.ఆర్.ఎస్. హాజరుకోసం ఒకే దగ్గర అందరం ఒకే సమయంలో సమావేశం కావడం కుదరడం లేదన్నారు. కాబట్టి ఎఫ్.ఆర్.ఎస్. యాప్ పద్దతిని రద్దు చేయాలని కోరుతున్నాము. అలాగే మాకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీ రాయితీ ఇస్తామన్న ప్రభుత్వ



హామీ అమలు చేయాలి. గతంలో అభయ హస్తం కట్టి 60 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇస్తామని చెప్పి యున్నారు. చాలా మంది పెన్షన్కు అర్హులై ఉన్నారు. వారందరికీ పెన్షన్ ఇవ్వాలి. లేదంటే మేము చెల్లించిన అభయ హస్తం సొమ్మును వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని కోరుతున్నాము. వీటితో పాటు స్వావలంభన ఇన్సూరెన్స్ పేరుతో, మహిళా మార్టుల పేరుతో మా నుండి వసూలు చేసిన డబ్బులతో మార్టులు పెట్టి యున్నారు. వీటి ద్వారా వచ్చే ఆదాయంలో మాకు చెల్లిస్తామన్న ఇన్సెంటివ్లు ఎవ్వరికీ చెల్లించలేదు. కొన్ని చోట్ల మార్టులను మూసివేశారు. కాబట్టి మేము చెల్లించిన మూల ధనాన్ని సభ్యులందరికీ తిరిగి చెల్లించాలని కోరుతున్నాము, అన్నారు. అలాగే మా సంఘాలలోనే సభ్యులుగా ఉంటూ మా సంఘాల కార్యకలాపాలను నిర్వహిస్తున్న విఓఏలకు తక్కువ గౌరవ వేతనంతో పని చేస్తున్నారు. విఓఏలకు గత 3 నెలలుగా వేతనాలు లేక వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని, వేతనం తప్ప వీరికి ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు.

# నైట్ ఫుడ్ కోర్ట్ తెరిపించాలని జీవీఎంసీ కమిషనర్ కు వినతి



**కంచరపాలెం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** నైట్ ఫుడ్ కోర్ట్ తెరిపించాలని సిఐటియు ఆధ్వర్యంలో చిరు వ్యాపారాలు జీవీఎంసీ కార్యాలయంలోని జరిగిన పిజిఆర్ఎస్ లో సోమవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ కర్గ్ కు వినతి పత్రం అందజేశారు. సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ఫుడ్ కోర్ట్ చిరు వ్యాపారుల రిలే నిరాహార దీక్ష సోమవారానికి 20వ రోజుకు చేరుకుంది. దీక్షలో పాల్గొని మద్దతు తెలిపిన సిఐటియు గౌరవ అధ్యక్షులు కే వెంకట్రావు మాట్లాడుతూ మాట్లాడుతూ సెప్టెంబరు 19, 2025న మహిళా కళాశాల ఎదురుగా ఉన్న ఫుడ్ కోర్ట్ ను జీవీఎంసీ అధికారులు తొలగించడంతో వీధిన పడ్డారని తెలిపారు. ఉపాధి లేకపోవడంతో బ్యాంకు వడ్డీలు, ఫైనాన్సు, ఇళ్ళ అద్దెలు కట్టుకోలేక ఫుడ్ కోర్ట్ వ్యాపారులు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే ముగ్గురు చిరు వ్యాపారులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ కమిషనర్ ఆదే శాల మేరకు, జోన్ కమిషనర్ తొలగించిన ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని బాధను వ్యక్తం చేశారు. తొలగించిన షాపులను తిరిగి యధా స్థానం లో కొనసాగించి వారికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం నైట్ ఫుడ్ కోర్ట్ వ్యాపారులతో కలిసి సిఐటియు నాయకులు జీవీఎంసీ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరలోనే ఫుడ్ కోర్ట్ తెరిపిస్తామని, లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ప్రకటిస్తామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సింహాచలం, సుబ్బారావు, అసోసియేషన్కార్యదర్శి ఎం.లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గు శ్యామ్ ,లక్ష్మీ, అధిక సంఖ్యలో చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన యువనేత ఎస్. సురేష్



**గూడెం / సీలేరు , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా జీకేవీధి మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ బుజ్జిరెడ్డి ని రంపచోడవరం కార్యాలయంలో పెద్దపాడు గ్రామానికి చెందిన యువనేత ఎస్. సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మన్య ప్రాంతంలోని విద్యావ్యవస్థపై చైర్మన్‌తో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఆశ్రమ పాఠశాలల సందర్శన అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలను స్వయంగా సందర్శించి అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలను పరిశీలించాలని కోరారు. సమస్యల పరిష్కారం పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరతను తీర్చి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విన్నవించారు. విద్యారంగం అభివృద్ధి మన్యం ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యావ్యవస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సురేష్ ఈ సందర్భంగా చైర్మన్‌కు సాదరంగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీటీఆర్ చైర్మన్ పల్లాల రాజకుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎస్టీ కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వం లో దళితులపై దాడుల ను ఉద్యమాల తో తిప్పి కొట్టాలి

**సబ్బవరం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులపై జరుగుతున్న దాడులను వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం ద్వారా ఉద్యమాలు చేసి తిప్పి కొట్టాలని ఆ పార్టీ సోమవారం ఏక గ్రీవంగా తీర్మానించింది. అనకాపల్లి జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలిశెట్టి. సురేష్ రాజ్ అధ్యక్షతన గొటి వాడలో ఓ ప్రైవేటు కన్వెన్షన్ లో జరిగిన సమావేశం ఈ మేరకు తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి రెడ్డి. ఆదీప్ రాజ్, గండి. రవికుమార్ లు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి దళితుల కు , వారి సంక్షేమానికి పెద్ద పీట వేశారని, కూటమి ప్రభుత్వం వాటిని కాల రా స్తోందని అన్నారు. ఎస్సీ విభాగం తరపున చేపట్టే ఉద్యమాలకు అండగా నిలబడతామని ప్రకటించారు. రాష్ట్ర శాసన సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ లు సహా దళితులపై దాడుల చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అనకాపల్లి జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డేటి. ప్రసాద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను టార్గెట్ చేస్తూ దాడులకు



దిగుతున్నందున వాటిని తిప్పి కొట్టేందుకు, మళ్ళీ జగన్మోహ న రెడ్డి నీ అధికారంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో వైసీపీ ఎస్సీ సెల్ ఇచిన పిలుపు మేరకు నలుమూలల నుంచి వచ్చిన వైసీపీ ఎస్సీ విభాగం ప్రతినిధులను, వారిని ఒక్క మాటపై నడుపుతున్న సురేష్ రాజ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా లో పలు ప్రాంతాలనుంచి వచ్చిన ప్రతి నిధులు మాట్లాడారు. ముఖ్య అతిథులను సురేష్ రాజ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ఐ డి బాబు, దువ్వి.దుర్గాలు, ఎం.కోటి, ఆ ల్లంపల్లి.రాజబాబు, జానకి రామ్, పూర్ణచంద్రరావు, వేచలపు ప్రకాష్, ఎర్లీ. సుదీర్ కుమార్, జ్ఞాన్ దీప్ లు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చే సిన ప్రొజెక్టర్ , తెర, లైటింగ్ ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్

**గాజువాక ఏప్రిల్ 13 (మనసులో మాట) :** అగనంపూడి 85 వ వార్డు లో అండమాన్ కొండయ్యవలస లో బాలగణపతి కల్చరల్ అసోసియేషన్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న వాలీబాల్ గ్రౌండ్ లో యువత అందరు కలిసి ఇల్లపు ప్రసాద్, తాతాజీ, విందుల వాసు, పట్టా రఘు మరియు గ్రామ పెద్దల ఆర్థిక సహాయంతో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ప్రొజెక్టర్, తెర, గ్రౌండ్ చుట్టూ నెట్, లైట్స్ లను ముఖ్య అతిథి వార్డు మాజీ కార్పొరేటర్ ఇల్లపు ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అగనంపూడి డెవలప్మెంట్ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు బానిసలుగా అవ్వకుండా ఆటలుపోటీలు లో సత్తా చూపించాలని సెల్ ఫోన్లు ని పక్కన పెట్టి గ్రౌండ్ లో ఆటలు ఆడి ఆరోగ్యంగా ఉండాలని ఈ గ్రౌండ్ అభివృద్ధిలో లో ప్రహరీ నిర్మాణం దగ్గర నుండి నేటి వరకు యువత కోసం నిలబడ్డ ఇల్లపు ప్రసాద్ కి గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామపెద్దలు యువత చేతుల మీదుగా



ఆర్థికసహాయం చేసినవారికి పెద్దలకు గ్రౌండ్ అభివృద్ధి కొరకు కష్టపడిన యువకులకు సన్మానించారు. సీనియర్ నాయకులు పలక అచ్యుత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో యువత బండారు చందు రమేష్, బలిరెడ్డి శేఖర్, గొల్లవిల్లి శివకుమార్, తలారి భార్గవ్, బైలపూడి విజయ్, శనివాడ పీటర్, కరణం సంతోష్, అల్లం హరి, మల్లపురెడ్డి శివ, పిల్లా శివ, బలిరెడ్డి హరీష్, విందుల కళ్యాణ్, ఫణి కుమార్, కేపీ వర ప్రసాద్, చేబ్రోలు చందు, చేబ్రోలు మధు, శశి కుమార్, సింగపూర్ శ్రీను, భాస్కర్ గ్రామ యువత పెద్దలు పాల్గొన్నారు

# జంబువలస జలపాతం ఘటనపై అరుకు టిడిపి ఇన్చార్జి దొన్నుదొర స్పందన

- కుటుంబాన్ని పరామర్శిస్తున్నా అరుకు టిడిపి ఇన్చార్జి దొన్ను దొర



**హుకుంపేట, ఏప్రిల్ 13 (మనసులో మాట) :** మండలంలోని బూర్జ పంచాయతీ జంబువలస గ్రామంలో మల్లుంగుమ్మి జలపాతం వద్ద జరిగిన విషాద ఘటనపై టీడీపీ ఇన్‌చార్జ్, ఆర్టీసీ విజయనగరం జోన్ రీజనల్ చైర్మన్ డా. సియ్యరి దొన్నుదొర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆయన మాట్లాడుతూ, “ఒకే కుటుంబానికి చెందిన యువకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. ఈ సంఘటన మనందరినీ కలచివేసింది. బాధిత కుటుంబాలకు ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కోరుతున్నాను,” అని అన్నారు. అలాగే ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం, పునరావాసం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల టీడీపీ అధ్యక్షుడు సతక బొంజుబాబు, ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షుడు లకే నాగేశ్వరరావు మజ్జి, ఏఎంసీ డైరెక్టర్ ఏడే చిట్టిబాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సంతారి, శోభకోట మాజీ సర్పంచ్ పలాసీ శశిభూషణ్ నాయుడు, భూర్జ మాజీ సర్పంచ్ పాంగి బొంజు బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు తామర్ల సుబ్బారావు, తెలుగు రైతు అధ్యక్షుడు మాతే అప్పాలకొండ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ నిర్మాణం ప్రారంభించి ఆటోమొబైల్ కార్మిక కుటుంబాల ఉపాధి కాపాడాలి

## పిజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కి వినతి

**కంచరపాలెం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఆటోనగర్ నిర్మాణం వెంటనే ప్రారంభించి ఆటోమొబైల్ రంగంపై ఆధారపడిన కార్మిక కుటుంబాల ఉపాధి కాపాడాలని ఆటో స్పేర్ పార్ట్స్ ఆటో స్పేర్ పార్ట్స్ అండ్ డీలర్స్ అసోసియేషన్ (సీఐటీయూ) ప్రధానకార్యదర్శి కర్రి గణేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు సీఐటీయూ నాయకులు కర్రి చంద్రశేఖర్, ఉప్పులూరి హేమ శంకర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం పిజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆనందపురం మండలం, కనుమాం గ్రామంలో 157.77ఎకరాలు స్థలాన్ని ఆటో నగరం కోసం స్థలం కేటాయించారన్నారు. అందుకు ప్రభుత్వం అధికారికంగా జీవో నెంబర్ 49/2019 కూడా ఇచ్చి నిధులు కూడా మంజూరు చేసి, నిధులు కూడా కేటాయించారని తెలిపారు. అయితే ఇప్పటివరకు కూడా ఆటోనగర్ పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. గత వైసీపి ప్రభుత్వం, ఐదేళ్ల కాలంలో కార్మికులకు న్యాయం చేస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ఆటోనగర్ నిర్మాణం కోసం




కేటాయించిన భూములను ఆటోనగర్ నిర్మాణం పనుల నిమిత్తం ఇవ్వాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాతపూర్వకంగా తెలియజేసిన జిల్లాలో ఉన్న ఏపీఐఐసీ అధికారులు గానీ జిల్లా అధికారులు గానీ ఆ విధంగా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ కార్మికులను మోసం చేసే విధంగా వ్యవహరించడం అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 20వేల కుటుంబాలు ఆటోనగర్ నిర్మాణం జరగకపోవడంతో వీధిన పడ్డాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో స్మార్ట్ సిటీ పేరుతో మొత్తం రోడ్డు మీద బ్రతుకుతున్న కార్మికులందరిని వీధుల పాలు చేసేటట్టు బడ్డీలు అలాగే తోపుడుబండ్లు, రోడ్డుకు అడ్డంగా ఉన్నాయని చెప్పి చిరు వ్యాపారుల బ్రతుకుల్లో నీళ్లు పోయడం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల ఉపాధి కాపాడే విధంగా ఆటోనగర్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అధిక సంఖ్యలో ఆటోమొబైల్ కార్మికుల పాల్గొన్నారు.

# రామ తీర్థ రాముల వారి జీర్ణార్ధన నిమజ్జన మహోత్సవం

- అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆర్చి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** అనకాపల్లి బైపాస్ రోడ్డు లోని అమ్మవారి ఆర్చి వద్ద సోమవారం రామ తీర్థ రాముల వారి జీర్ణార్ధన నిమజ్జన మహోత్సవం పురస్కరించుకొని విజయనగరం జిల్లా రామ తీర్థం నుంచి బయలుదేరిన స్వామి, అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ స్వామి, అమ్మవార్ల విగ్రహాలను కోటిపల్లి గోదావరి నదిలో నిమజ్జనం లో కోసం విజయనగరం నుంచి బయలుదేరిన స్వామి వాహనం మార్గమధ్య లోని అనకాపల్లి బైపాస్ రోడ్ అమ్మవారి ఆర్చి వద్ద పూజలు జరిపారు. అనకాపల్లి శ్రీనూకాంబిక అమ్మవారి దేవస్థానం తరుపున దేవదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, జిల్లా సహాయ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి, ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అర్చకులు, సిబ్బంది,భక్తజన సందోహం మధ్య శ్రీ రాములవారి జీర్ణార్ధన నిమర్జన మహోత్సవం ఘనంగా నిర్వహిఒచారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), డిప్యూటీ కమిషనర్ ఎన్. సుజాత, జిల్లా సహాయ కమి కె.ఎల్ సుధారాణి,ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, వివిధ ఆలయాల ఈవోలు, ఆలయాల సిబ్బంది, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాస రావు,కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు

**పెదబయలు , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పెదబయలు మండలం సీతాగుంట పంచాయతీ లకేపుట్టు సమీపంలో మత్స్యగెడ్డలో మృతి చెందిన 1)గాల్లోంగి. హర్షిత్, 2)కోడా. ప్రదీప్ 3)పాంగి. బాబ్లు వారి స్వగ్రామం పన్నెడా గ్రామం లో సందర్శించి నివాళు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించిన తదుపరి మృతుంజయుడు కోడా. కార్తీక్ ఇంటికి వెళ్లి అతని యొక్క ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకోవటం జరిగింది.

ముఖ్య మంత్రి సహాయకానిది కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వేసవిలో పిల్లల తల్లి, తండ్రులు కంటికిరెప్పాళ్ల జాగ్రత్తలు పాటించాలి, ఏంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు ఇలా మృతి చెందటం చాలా బాధాకరం, వాటర్ పాల్స్, మత్స్యగెడ్డ, సీలేరు, జోలపుట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు మరియు గ్రామ స్థాయి అధికారులు కూడా ప్రజలకు, భవిష్యత్తు లో ఎటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అప్రమతంగా ఉండవలసిన ఉంది. పరామర్శించిన నాయకులు.పాంగి. రాజారావు బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే శెట్టి. పాల్గొన్న, ఎంపీటీసీ (సీకరి )కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంపరాయి. సూరయ్య వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, అధిక సంఖ్యల్లో ప్రజలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# అరకులోయ ఎస్సైగా టీ మల్లేశ్వరరావు పదవి బాధ్యతలు స్వీకరణ

**అరకులోయ ఏప్రిల్ 13 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా టి మల్లేశ్వరరావు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఎస్ఐల బదిలీలో భాగంగా అరకులోయ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో గల పలు సమస్యలపై అవగాహన చేసుకుంటూ స్టేషన్లో వచ్చిన ఫిర్యాదులపై ఇరు వర్గాలను సమన్వయం చేసి సమస్య పరిష్కారానికి అల్లూరి జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు మరియు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచనలతో ముందుకు వెళ్తూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతానని అందుకు మండల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఎస్సై మల్లేశ్వరరావు ప్రజలను కోరారు.

# ఘనంగా ఏయూ చరిత్ర విభాగ శతాబ్ది ఉత్సవాలు

**కంచరపాలెం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చరిత్ర పురావస్తు శాస్త్ర విభాగ పూర్వ విద్యార్థుల సంఘం, మల్లంపల్లి సోమశేఖర్ శర్మ చారిత్రక అధ్యయన సంస్థ సంయుక్త నిర్వహణలో విశ్వవిద్యాలయ ప్రారంభ విభాగమైన చరిత్ర, పురావస్తు శాస్త్ర విభాగ శతాబ్ది ఉత్సవాలు చాలా ఘనంగా జరిగాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం టి. ఎల్. ఎన్ సభ హాల్లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి 1956 నుంచి చదువుతున్న ఆనాటి పూర్వ విద్యార్థుల ఒదరూ కూడా చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. విశ్రాంత ఆచార్యులు కొల్లూరు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా సీనియర్ ఆచార్యులు సోమసుందర్రావు, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ జాలాది రవి, చరిత్ర విభాగ ఇన్చార్జ్ విభాగ అధిపతి అయిన ఆచార్య జరా అప్పారావు, సీనియర్ ప్రొఫెసర్లు ఆచార్య భాస్కర మూర్తి, డాక్టర్ సోమశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆచార్య సోమ సుందర్ రావు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగం చాలా



ప్రతిష్టాత్మకమైనదని, ఎందరో మహానుభావులు ఈ విభాగంలో పనిచేయడమే కాకుండా, ఇక్కడ చదువుకున్న మరెందరో విద్యార్థులు, జాతీయ అంతర్జాతీయంగా మంచి హోదాల్లో స్థిరపడ్డారని తెలిపారు. అంతేకాకుండా తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన చరిత్ర వారసత్వ సంపదను అందించడంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ చరిత్ర, ఖురావస్తు శాస్త్ర విభాగం ఎంతో కృషి చేసిందని అన్నారు. వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగం ఎన్నో వందల పురావస్తు క్షేత్రాలను తవ్వి వాటి వివరాలను వెలుగులోకి తేవడం జరిగిందని చెప్పారు. తెలుగువారి చరిత్ర సంస్కృతిని, ప్రపంచానికి చాటి చెప్పడంలో ఏయూ చరిత్ర విభాగం ఎనలేని కృషి చేసిందన్నారు. 100 సంవత్సరాల ప్రస్థానాన్ని తెలుపుతూ మైల్ స్టోన్స్ అనే పుస్తకం, డాక్టర్ రోజా రాసిన జ్యూడిషియల్ పాలసీ పుస్తకాలను ఆవిష్కరించారు. చరిత్ర విభాగంలో చదువుకొని వారి జీవితాల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్నత స్థిరపడిన డాక్టర్ కమల్ హాసన్, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ వెంకట్రావు, డాక్టర్ కిషోర్, డాక్టర్ మధుసూదన్ రావు, పెద్ద సంఖ్యలో స్కాలర్లు అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛ్ సర్వేక్షన్ 2026 అవగాహనా ర్యాలీ

**- జీవీఎంసీ పారిశుద్ధ్యనికి అధిక ప్రాధాన్యత : అనకాపల్లి జోనల్ కమిషనర్ కె చక్రవర్తి**




**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** అనకాపల్లి జీవీఎంసీ జోన్ పరిధిలో మెరుగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఇస్తున్నట్టు జోనల్ కమిషనర్ కే చక్రవర్తి పేర్కొన్నారు. సోమవారం అనకాపల్లి జిల్లా, మహా విశాఖ నగర పాలక సంస్థ, అనకాపల్లి జోన్ లో స్వచ్ఛ్ సర్వేక్షన్ 2026 అవగాహనా ర్యాలీ ఈరోజు 84వ వార్డులో స్థానిక రింగ్ రోడ్ ఏరియాలో అవగాహనా కార్యక్రమము జరిగినది.

ఈ కార్యక్రమములో అనకాపల్లి జోనల్ కమీషనర్ శ్రీ కె చక్రవర్తి స్థానిక ప్రజలతో మాట్లాడుతూ రానున్న రోజులో స్వచ్ఛ్ సర్వేక్షన్ -2026 జి వి యం సి ఐని దేశములో మొదటి స్తానములో నిలుపుటకు తీసుకొనవలసిన చర్యలు గూర్చి వివరించారు. అనకాపల్లి ను చెత్త రహితం చేయుట కొరకు కొత్తగా రాత్రి కూడా చెత్త సేకరణ వాహనాలను ఏర్పాటు చేశామని వ్యాపారులు, ప్రజలు ఈ అవకాశం ఉపయోగించికొని పట్టణాన్ని అందంగా ఉంచుటకు సహకరించాలని ఆయన కోరారు. చెత్తను రాత్రులు రోడ్ల పై ఎక్కడి పడితే అక్కడ వేయాకుండా, జీవీఎంసీ వాహనాలకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమము లో అనకాపల్లి అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి లక్ష్మి తులసి మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కొత్త గైడ్లైన్స్ నను సరించి చెత్తను నాలుగు రకములుగా అనగా తడి, పొడి, హానికర మరియు అనంతరం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర (సా సా) ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమములో శానిటరీ సూపర్వైజర్ రత్తాపు రవి కుమార్, దాడి భాస్కరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు , మేస్త్రి లు , సూపెర్వైజర్ లు, ఇతర పీ హెచ్ సిబ్బంది , ఆర్ పీలు , ఇతర పబ్లిక్ హెల్త్ సిబ్బంది, జి వి యం సి సిబ్బంది ఇతర అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా జనగణన నిర్వహించాలి



**బుచ్చియ్యపేట , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పారదర్శకంగా జనగణన నిర్వహించాలని ఎంపీడీవో నారాయణరావు జనగణనపై శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బంధికి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గడచిన మూడు రోజులుగా జనగణలో పాల్గొనే సిబ్బందికి శిక్షణను ఇస్తున్నారు. మండలంలోని 32 గ్రామ పంచాయితీల పరిధిలోను జనగణన చేయటానికి వివిద శాఖలకు చెందిన ఉద్యోగులు 150 మందిని ఎంపిక చేశారు వీరిని మూడు బ్యాచ్ లుగా విభజించి 50 మందికి మొదటగా శిక్షణను ఇచ్చారు. గత మూడు రోజులుగా శిక్షణ పొందున్న మొదటి బ్యాచ్ సోమవారం శిక్షణ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఎంపీడీవో నారాయణరావు శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బంధిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు మాస్టర్ ట్రైనర్ లు, శిక్షణ పొందిన సిబ్బంది పాల్గొన్నారు.

# రామతీర్థం శ్రీ రామస్వామి వారి విగ్రహాల జలాధివాస మహోత్సవం

**- గతంలో జరిగిన దురదృష్టకర సంఘటనలో దెబ్బతిన్న స్వామి వారి విగ్రహాలను గోదావరి నదిలో జలాధివాసం చేయడం మన ధర్మం ఎమ్మెల్యే మాధవి**

**నెల్లిమర్ల , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** చారిత్రాత్మక పుణ్యక్షేత్రం రామతీర్థంలో గత ప్రభుత్వ హయాంలో అపవిత్రతకు గురైన (శిరచ్ఛేదం జరిగిన) శ్రీ కోదండ రామస్వామి వారి పాత శిలా విగ్రహాల "జలాధివాసం (నిమజ్జనం)" కార్యక్రమం ఈరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కోటిపల్లి వద్ద గల పవిత్ర గోదావరి నదిలో ఈ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఈ సందర్భంగా రామతీర్థం



నుండి కోటిపల్లికి బయలుదేరిన స్వామివారి విగ్రహాల భారీ శోభాయాత్ర (ఊరేగింపు) లో నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎం.ఎస్. ఎం.ఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస రావు మరియు విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, ఎచ్చెర్ల నియోజకవర్గం శాసన సభ్యులు నడుకుడిటి ఈశ్వరరావు కూడా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ "గతంలో జరిగిన దురదృష్టకర సంఘటనలో దెబ్బతిన్న స్వామివారి విగ్రహాలను, శాస్త్రోక్తంగా గోదావరి నదిలో జలాధి వాసం చేయడం మన ధర్మం. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, ఆగమ శాస్త్రం ప్రకారం ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. రామతీర్థం క్షేత్ర



పవిత్రతను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది." ఉదయం 6 గంటల నుండి రామతీర్థం దేవస్థానంలో భజన కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ యాత్ర, భక్తుల జయజయధ్వానాల మధ్య కోటిపల్లికి బయలుదేరింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చదువుకున్న కళాశాల రుణం తీర్చుకోలేనిది

**- గురువులకు ఘన సత్కారం..కళాశాల పూర్వ విద్యార్థుల సంఘానికి రూ.లక్ష విరాళం**

**- పూర్వ విద్యార్థి, ప్రొఫెసర్ డాక్టర్ జర్ర అప్పారావు ఉదారత**



**చింతపల్లి , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** విద్యాబుద్ధులు నేర్పి తన ఉన్నత స్థాయికి కారణమైన తాను చదువుకున్న కళాశాలపై ఒక పూర్వ విద్యార్థి తనకున్న అపారమైన మమకారాన్ని చాటుకున్నారు. తన జీవితాన్ని మలుపుతిప్పిన గురువులను సత్కరించుకోవడంతో పాటు, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘానికి ఆర్థిక సాయం అందించి తన ఉదారతను ప్రదర్శించారు. స్థానిక ఏపీఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి, ప్రస్తుతం తెలుగు శాఖ అధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ జర్ర అప్పారావు కళాశాలలో సోమవారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తన విద్యాభ్యాసానికి, ఉన్నత స్థాయికి కారణమైన పూర్వ అధ్యాపకులను ప్రొఫెసర్ అప్పారావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన జీవితానికి దిశానిర్దేశం చేసిన గురువులను, విద్యాబు ద్ధులు నేర్పిన ఈ కళాశాలను ఎన్నటికీ మరువలేనని, వారికి ఏమి చేసినా రుణం తీర్చుకోలేనిదని ఉద్వేగంగా పేర్కొన్నారు. ఒక పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధిలో పాలుపం చుకోవడం తన బాధ్యత అని, అందుకే ఈ చిరు సహాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ కళాశాలకు అవసరమైన సహాయ సహకారాలను తన శక్తి మేరకు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా పూర్వ విద్యార్థుల సంఘానికి ఆయన లక్ష రూపాయల చెక్‌ను విరాళంగా అందజేశారు. నిర్వాహక కమిటీ కన్వీనర్, కళాశాల ప్రిన్సిపాల్ రామేశ్వరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యు.వి.గిరి, కుడుముల వెంకట రమణ, జి.పద్మనాభం, జి.మోహనరావు, సిహెచ్.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. తాను చదువుకున్న విద్యాసంస్థ పట్ల ప్రొఫెసర్ అప్పారావు చూపిన కృతజ్ఞతా భావాన్ని పలువురు అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు అభినందించారు.

## రేవళ్లలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం

**కొయ్యూరు , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఎనిమిదవ పోసిన పక్వాడ కార్యక్రమం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కొయ్యూరు సిడిపిఓ దేవమణి ఆధ్వర్యంలో రాజేంద్రపాలెం సెక్టార్ పరిధిలో రేవళ్ళు సచివాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ మాట్లాడుతూ జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఆహారాల ప్రమాదాలపై అవగాహన, గర్భిణీలు, బాలింతలు,పిల్లల కోసం స్థానికంగా లభ్యమయ్యే పౌష్టికాహార విలువలు, పిల్లల్లో పోషణ ఎదుగుదల, మెదడు



అభివృద్ధిపై దృష్టి సాధించాలని సిడిపిఓ వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు,బిపిసి,సూపర్వైజర్లు, వెలుగు సిసి రాజన్నదొర పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలంటూ పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం గ్రామానికి మొదటి విడత మంజూరైన జలజీవన్ మిషన్ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కర్రిసత్యనారాయణ అడ్డు రోడ్డుజంక్షన్ ఆర్డీవో కార్యాలయం పిజిఆర్ఎస్ లో సోమవారం వినతిపత్రం అందజేశారు. తిమ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని మూడుగ్రామాలకు జల జీవన్ మిషన్ మొదటి విడతలో కోటి 84 లక్షల రూపాయలు మంజూర య్యాయని, కోనవానిపాలెం గ్రామంలోని పలు ఇళ్లకు నేటికీ కుళాయి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. తిమ్మాపురం గ్రామంలో నిర్మించిన 40,000 లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంకు అసంపూర్తిగా నిలిచిపోయిందని, గ్రామస్తులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వెంటనే పనులు పూర్తి చేయాలంటూ గ్రామీణ త్రాగునీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించాలని ప్రజా ఫిర్యాదులు వేదికలో ఆర్డీవో కార్యాలయ ఏవో నాగరాజుకు వినతి పత్రం అందజేశారు.ప్రజల దాహార్తిని తీర్చేందుకురోజుకు ఒకవ్యక్తికి 55లీటర్లు నీరు అవసరంఅవుతుందని, పనులునుపూర్తి చేసిప్రజల దాహార్తిని తీర్చాలంటూ విజ్ఞప్తి చేసారు.

## ఘనంగా అరకులోయ మహిళా డిగ్రీ కళాశాలలో నారి శక్తి వందన్ అధినియం 2023(స్త్రీ శక్తి ) అవగాహన కార్యక్రమం



**అరకులోయ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** కమీషనర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు అరకులోయ మహిళా డిగ్రీ కళాశాలలో నారీ శక్తి వందన్ అధినియం 2023 అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 భారత రాజకీయాల్లో మహిళల ప్రస్తుత ప్రాతినిధ్య పరిస్థితిని మరియు కొత్తగావచ్చిన33శాతం రిజర్వేషన్ చట్టం యొక్క విధి విధానాలను ప్రిన్సిపల్ వివరించారు. లోక్ సభ మరియు రాష్ట్ర అసెంబ్లీలో మహిళలు మూడో వంతు సీట్లు చట్టబద్ధంగా కేటాయించబడతాయని ఈ చట్టంలో కొత్త జనాభా గణన మరియు నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మాత్రమే ఇది అమల్లోకి వస్తుందని తెలియజేశారు. 15 ఏళ్ల కాలపరిమితి ఉ ంటుందని అవసరమైతే పార్లమెంట్ లో పొడిగించ వచ్చని మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనే ద్వేయంతో మహిళల గౌరవం హక్కులు సమానత్వాన్ని ఎప్పుడుకా పాడుతూసమాజంలో లింగ వివక్ష ను నిర్మూలించే విధంగా ప్రతి మహిళ కృషి చెయ్యాలని స్త్రీ శక్తి ప్రతిజ్ఞను చేయించారు. విక్షిత్ భారత్ 2047 మరియు స్వర్ణాంధ్ర 20047 లక్ష్యాల సాధనలో మహిళల పాత్ర ను గుర్తించి వారి శక్తిని సమాజాభివృద్ధికి వినియోగించేందుకు కృషి చేయాలనిఆయన తెలియజేశారు కళాశాల మహిళ ఎంపవర్మెంట్ సెల్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల అధ్యాపకుల ద్వారా విద్యార్థులకుఎస్సేరైటింగ్ ,డిబేట్ ,ఇంట్రాక్టివ్ ప్రశ్న జవాబుల సెషన్ కళాశాల అధ్యాపకుల ద్వారా అవగాహన కార్యక్రమాలు అలాగే విజేతలకు ప్రశంసా పత్రాలు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ప్రతినిధులు స్వర్ణలత ,అన్నపూర్ణ, సంధ్య ,రోజా రాణి ,లాలి కుమారి విద్యారాణి,శ్రావణి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలరాజు, మురళి ,ప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకివీడు దళిత క్రైస్తవులపై దాడులకు నిరసనగా మహా ధర్నా అంబేద్కర్ పోరాట సమితి



**విజయనగరం జిల్లా బొబ్బిలి , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 :** ఆకివీడులో దళిత క్రైస్తవులపై దాడికి కారణమైన డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే ను వెంటనే అరెస్టు బర్తరప్ చేయాలని,అంబేద్కర్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సోరు సాంబయ్య క్రైస్తవసంఘాలతో, మహాధర్నా కార్యక్రమం బొబ్బిలిలో చేశారు. మీడియాతో,మాట్లాడుతూ దళిత పై దాడులకు కారణమైన ఉండి శాసనసభ్యులు రఘు రామ కృష్ణంరాజు పై,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దయ దళిత క్రైస్తవులను అనుమానసంగా, కొట్టించిన రఘురామ కృష్ణంరాజుని, వెంటనే అరెస్టు చేయాలని నినాదాలు చేస్తూ, డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులపై 1950లో ఇచ్చిన రాష్ట్రపతి ఆర్డినెన్సు రద్దు చేయాలని,దళిత క్రైస్తువులు ఎస్సీ హోద పై సుప్రీంకోర్టు పున: సమీక్షిం చాలని, కోరారు. . బ్యాంకులును మోసం చేసి, వేలకోట్ల రూపాయలు ఎగవేసిన రఘురామకృష్ణ రాజు పై 420కేసు నమో దు చేయాలని ,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పోరాట సమితి ప్రధాన కార్యదర్శి ఎండ గోపాలరావు,న్యాయవాది మామిడి రామారావు ఆనందరావు,శంకర్రావు, పాస్టర్లు, క్రైస్తవసంఘాలు పాల్గొన్నారు.

## బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకకు వైసీపీ శ్రేణులు పాల్గొనాలి లిఅరకులోయ ఎమ్మెల్యే వేగం మత్స్యలింగం

**అరకులోయ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు విధిగా పాల్గొనాలని అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అరకులోయలో గల అరకులోయ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించనున్నామని అందుకుగాను అరకులోయ దుమ్ములు కూడా మండలాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నాయకులు పాల్గొనాలని ఎమ్మెల్యేతెలిపారు. ఈకార్యక్రమానికి అరకులోయ, డుంబ్రీగూడ మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు మరియుఎంపీపీలు మాజీ ఎంపీటీసీలుమరియుసర్పంచులు మరియు రాష్ట్ర,జిల్లా, మండల, పంచాయితీ, గ్రామ స్థాయి పార్టీలో వివిధ హోదాల్లో ఉన్నవారందరూ, కార్యకర్తలు అభిమానులు హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు.

## ఒడిస్సా నుండి బెంగుళూరుకు గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డ నలుగురు నిందితులు

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**- ఒడిస్సాలో కొనుగోలు చేసి బెంగుళూరుకు తరలిస్తుండగా విజయనగరం 1వ పట్టణ పోలీసులకు పట్టుబడ్డ నలుగురు నిందితులు.**

**- నిందితుల వద్ద నుండి రూ.5లక్షల విలువ గల 49.147 కిలోల గంజాయి, రూ.650/-ల నగదు, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** విజయనగరం 1వ పట్టణం మరియు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులకు రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఒడిస్సా నుండి బెంగుళూరుకు గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి 40 ప్యాకెట్లలోగల 49.147 కిలోల గంజాయి, రూ.650/-ల నగదు, రెండు సెల్ ఫోన్లును సీజ్ చేసి, నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 13న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ గారు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - విజయనగరం పట్టణం రైల్వే స్టేషను వెనుకనగల గూడ్స్ షెడ్ రోడ్డు నందు ఒక మహిళతో సహా నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తున్నట్లుగా విజయనగరం 1వ పట్టణ మరియు జిల్లా టాస్క్ ఫోర్సు పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఏప్రిల్ 13న పోలీసులు రైడ్ చేసి, నిందితులను అదుపులోకి తీసుకొని, వారి బ్యాగులను తనిఖీ చేయగా 40 ప్యాకెట్లలోగల 49.147 కిలోల గంజాయి గుర్తించామని, వారి వద్ద నుండి రెండు సెల్ ఫోనులను మరియు రూ.650/-ల నగదును సీజ్ చేసి, పట్టుబడిన నలుగురు నిందితులను విచారణ చేసామన్నారు. విచారణలో పట్టుబడిన నిందితులను (ఎ-1) కర్ణాటక రాష్ట్రం, షిమోగా జిల్లా, బీదర పోస్టు, జయంతి గ్రామంకు చెందిన వరుణ్ కుమార్ మణి (23 సం.లు) (ఎ-2) కర్ణాటక రాష్ట్రం, చీక మంగుళూరు జిల్లా, డోర్నా పోస్టు, భైరావురా గ్రామానికి చెందిన నిషా బైరపురా హరీష్ (19 సం.లు) (ఎ-1 భార్య) (ఎ-3) కర్ణాటక రాష్ట్రం శివమొగ్గ జిల్లా, బీదర్ మండలం, డైరీ గ్రామానికి చెందిన ప్రదీప్ సురేష్ (22 సం.లు) (ఎ-4) కర్ణాటక రాష్ట్రం, శివమొగ్గ జిల్లా, భద్రావతి తాలూకా బిలకి గ్రామానికి చెందిన అభిలాష్ రవిరావు (21 సం.లు)గా గుర్తించామన్నారు. ఇటీవల (ఎ-1) వరుణ్ కుమార్ మణి (ఎ-2) నిషా బైరిపురా హరీష్ లకు వివాహం జరిగినట్లు, వారి జీవనోపాధికి డబ్బులు సరిపోకపోవడంతో కర్ణాటక రాష్ట్రంకు చెందిన మౌలా భాయ్ అనే వ్యక్తి సూచనలతో గంజాయి వ్యాపారం చేసి డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో మరో ఇద్దరు నిందితులతో కలిసి ఒడిస్సా రాష్ట్రం రాయఘడ వెళ్ళి, నీలూ భాయ్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, తిరుగు ప్రయాణంలో విజయనగరం పట్టణంకు చేరుకొని, పోలీసులకు పట్టుబడ్డారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. గంజాయి నియంత్రణకు ప్రజలు కూడా తమవంతు సహకారాన్ని అందించాలని, గంజాయి రవాణ, వినియోగం, విక్రయం గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే 1972, డయల్ 112/100కు సమాచారం అందించాలన్నారు. ఈ కేసులో నిందితులను అరెస్టు, గంజాయిని సీజ్ చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన 1వ పట్టణ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ప్రొబేషనరీ ఎస్ఐ జి. కమల భార్గవ్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు.

### క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే పి.డి.యాక్ట్ ప్రయోగిస్తాం

జిల్లాలో ఆన్ లైను, ఆఫ్ లైను క్రికెట్ బెట్టింగులు, ఆర్గనైజ్డ్ గ్యాంబ్లింగులు నిర్వహించినా, గంజాయి విక్రయాలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన పాత కేసులను పరిశీలించి, మళ్ళీ నేరాలకు పాల్పడకుండా వారిని మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయడం, వారి ఆస్తులను అటాచ్ చేయడంతోపాటు, వారిపై పి.డి. యాక్టు కూడా ప్రయోగిస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. గ్యాంబ్లింగు, బెట్టింగుల ద్వారా డబ్బులు సంపాదించడమన్నది ఎన్నడూ జరగదని, అనవసరంగా ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ జీవితాలను నాశనం చేసుకోవద్దని, కుటుంబాలను అంధకారంలోకి నెట్టవద్దని ప్రజలను జిల్లా ఎస్పీ కోరారు. క్రికెట్ బెట్టింగులకు పాల్పడకుండా యువతను చైతన్యపర్చేందుకు కౌన్సిలింగు చేస్తున్నామని, గెస్టు హౌస్లు, హాస్టల్స్, లాడ్జిలు, కళాశాలలను ఆకస్మికంగా సందర్శించి, వారి మొబైల్ ఫోన్లును పరిశీలించి, బెట్టింగు యాప్ లను తొలగిస్తున్నామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. బెట్టింగులు, గంజాయి, ఆర్గనైజ్డ్ గ్యాంబ్లింగ్ గురించి సమాచారం ఉంటే తనకు నేరుగా మెసేజ్ చేయాలన్నారు. డయల్ 100/112 లేదా 1972 కూడా సమాచారం అందిస్తే, దాడులు చేసి, వారిపై కఠిన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ తెలిపారు.

## పిల్లలు ఆరోగ్యం, అభివృద్ధిపై తల్లులు దృష్టి సారించాలి : ఐసిడిఎస్ పిడి సూర్య లక్ష్మీ



**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** పిల్లల ఆరోగ్యం అభివృద్ధి పై తల్లులు దృష్టి సారించాలి అని ఐసిడిఎస్ పిడి సూర్య లక్ష్మీ తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం గాంధీనగర్ అంజయ్య కాలనీ అంగన్వాడి కార్యాలయంలో ఐసిడిఎస్ పిడి సూర్య లక్ష్మీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య లక్ష్మీ , సిడిపిఓ ఎం.వి. రమణ కుమారి లు మాట్లాడుతూ గోల్డెన్ విండో (1000రోజులు ), పోషిత్ భారత్, ప్రారంభ విద్య వంటి ముఖ్య అంశాలపై సూచనలు, సలహాలు తెలియజేశారు. పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి అలాగే పుట్టిన తర్వాత బాలింతలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ప్రతి అంగన్వాడి కేంద్రంలోనూ వారి పరిధిలో ఉన్న వారికి ప్రత్యేక అవగాహన కల్పించవలసిన అవసరం అంగన్వాడీలపై ఉందని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌష్టిక ఆహారాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందజేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎ సిడిపిఓ శశికళ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల లో 2.56 కోట్ల వ్యయంతో త్రాగునీటి అభివృద్ధి పనులు

### - నెల్లిమర్ల నగర పంచాయతీలో అభివృద్ధికి నాంది పలికిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**నెల్లిమర్ల , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ప్రజల చిరకాల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా నెల్లిమర్ల నగర పంచాయతీలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కీలక అడుగు వేశారు. అమృత్ 2.0 పథకం కింద రూ. 2.56 కోట్ల వ్యయంతో చేపట్టిన త్రాగునీటి అభివృద్ధి పనులను ఘనంగా ప్రారంభించారు. నగర పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికీ రక్షిత త్రాగునీరు అందేలా ఆధునిక పైపులైన్ల నిర్మాణం, సమర్థవంతమైన నీటి పంపిణీ వ్యవస్థ, నిల్వ ట్యాంకుల అభివృద్ధి వంటి పనులు వేగంగా చేపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత నీటి కొరత సమస్య పూర్తిగా తగ్గిపోగా, ప్రజలకు నిరంతర మరియు నాణ్యమైన త్రాగునీటి సరఫరా అందుబాటులోకి రానుంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. స్థానిక ఎన్టీఆర్ కాలనీ ప్రజల సమస్యలను స్వయంగా విన్న ఎమ్మెల్యే, మౌలిక సదుపాయాల లేమితో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించారు. డ్రైనేజ్, శుభ్రత సమస్యల వల్ల దోమలు, పురుగులు, పాములు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివాసితులు వినతి చేయగా, వెంటనే స్పందించారు. అదనంగా అమృత్ 2.0 కింద రూ. 45 లక్షలు త్రాగునీటి పనులకు, డ్రైనేజీ పనులకు రూ. 26.5 లక్షలు, రోడ్ల అభివృద్ధికి రూ. 38 లక్షలు మంజూరు చేసి, మొత్తం సుమారు రూ. 1.10 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ కాలనీలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. ప్రతి వీధిలో సరైన డ్రైనేజీ, మెరుగైన రోడ్లు, పరిశుభ్ర వాతావరణం కల్పించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

**ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాటల్లో:**

"ముఖ్యమంత్రి గారి సహకారంతో నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం. అమృత్ 2.0 పథకం ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే మా ప్రాధాన్యత. ప్రజల విజ్ఞప్తి మేరకు అదనంగా కేటాయించిన రూ. 24 లక్షలతో డ్రైనేజీ, రహదారులు మరియు ఇతర మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తాం." ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ లక్ష్యమని, పనులన్నీ నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## వ్యాపార వర్గాల "మనసులో మాట "

**చోడవరం , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** సంచలన దినపత్రిక "మనసులో మాట" సమగ్రంగా చక్కగా ఆకట్టుకునే తీరులో ఉందని చోడవరం వ్యాపార వర్గాలు అంటున్నారు . ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల స్థానిక వార్తలు సైతం దినపత్రిక ద్వారా అందించాలని పత్రిక యాజమాన్యం చేస్తున్న కృషి సర్వదా అభినందనీయమని పత్రిక యాజమాన్యం కంచర్ల ఎడిటర్ కంచర్ల లను అభినందించారు . ఒకే జిల్లాలో జరిగిన సంఘటనలను పత్రిక లో వార్తా చదవడానికి వీలు లేకుండా పోయిన ఈ రోజుల్లో అన్ని ప్రాంతాల వార్తలు అందించిడం విశేషమని కొనియాడారు . అదే గాకుండా మరచిపోయామనుకున్న టాబ్లాయిడ్( చిన్న పత్రిక ) లను తిరిగి అందించడం సంతోషంగా ఉందన్నారు. దినపత్రిక కు టాబ్లాయిడ్ గుండెకాయ లాంటిది వారంతా ఆనందంగా తెలిపారు . పాఠకులకు పత్రిక లో వచ్చిన వార్తలను చదవగలగడంలో ఎంచుకున్న లిపి(ఫాంట్) బాగుందని వయసుమీరిన వారికి సైతం చదవడం వీలుగా ఉందని చెప్పారు. మనసులో మాట పత్రిక కు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని చోడవరం వ్యాపార వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు .

# జీవీఎంసీ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు

### జనసేన మాజీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వినతి పత్రం సమర్పణ



**విశాఖ సిటీ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** జీవీఎంసీ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ జనసేన మాజీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కలెక్టర్‌కు సోమవారం కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు. ఆర్ పి ఎఫ్ నెంబర్: జీవీఎస్ఎస్సిఎల్ టీ / 431 నగదీకరణ జీవీఎంసీ /2025–26 టెండర్‌ను వెంటనే రద్దు చేయాలని,స్మార్ట్ సిటీ కార్పొరేషన్ అవినీతికి చిరునామాగా మారిన సంస్థను రద్దు చేయాలని కోరారు. స్మార్ట్ సిటీ ద్వారా జరిగిన వేలకోట్ల పనులపై ఆడిట్ జరిపి శ్వేత పత్రం విడుదల చేయాలని,కౌన్సిల్ ఆమోదం గానీ, ప్రజాభిప్రాయం సేకరించకుండా టెండర్ పిలవడం చట్ట విరుద్ధమని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కాలపరిమితి ముగిసిన తర్వాత జివిఎస్ఎస్సిహా అనే ఎస్పివి సంస్థ కాలపరిమితి గత ఏడాదే ముగిసిందని, ఇంకా ఆ సంస్థ ద్వారా టెండర్లు పిలవడం అక్రమ మన్నారు జీవీఎంసీ కమిషనర్‌గానే లేఖ రాసి, అదే వ్యక్తి స్మార్ట్ సిటీ సీఈవో హోదాలో టెండర్‌కు ఆమోదం తెలపడం నిబంధనలకు విరుద్ధమన్నారు. కుడిచేత్తో రాసి ఎడమ చేత్తో అమలు చేసినట్లు ఉందని విమర్శించారు. మార్చి 17 వరకు కౌన్సిల్ పనిచేసినా వేల కోట్ల ఆస్తుల ప్రతిపాదన కౌన్సిల్ ముందు పెట్టలేదని ప్రశ్నించారు. కౌన్సిల్ పదవీ కాలం ముగియగానే మార్చి 30న టెండర్ పిలవడం అనుమానాస్పదంగా ఉందన్నారు.జీవీఎంసీని నిర్వీర్యం చేసే విధంగా రెవెన్యూ, ఎస్టేట్, టౌన్ ప్లానింగ్, లీగల్ సెల్, పబ్లిక్ వర్క్స్ వంటి బలమైన విభాగాలు ఉండగా, 10 మంది ప్రైవేట్ ఉద్యోగులున్న స్మార్ట్ సిటీ కార్పొరేషన్‌కు ఆస్తులు అప్పగించడం అర్థరహితమన్నారు. డేటా గోప్యతకు ముప్పు కలిగించే విధంగా కాన్ఫిడెన్షియల్ గా ఉండాల్సిన భూముల రికార్డులను ఎల్ఎల్పి గా రిజిస్టర్ అయిన ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థకు ఇవ్వడం ప్రమాదకరమన్నారు స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు అవినీతి అక్రమాలకు చిరునామాగా మారాయని,పలు ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు.భారీ కుంభకోణానికి అధికారులు తెరలేపారని ఆరోపించారు

కోట్ల రూపాయల లంచాల కోసం ప్రజల ఆస్తులను ప్రైవేటువరం చేస్తున్నారని విమర్శించారు.

## మనసులో మాట దిన పత్రిక దిన దిన ప్రవర్ధమానమై వెలగాలి : విఎంఆర్డిఎ

## చైర్మన్ ప్రణవ్ గోపాల్, విశాఖ జిల్లా టీడీపి అధ్యక్షుడు పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ



మనసులో మాట దిన పత్రికను చదువుతున్న విశాఖ జిల్లా టీడీపి ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ.



మనసులో మాట దిన పత్రికను చదువుతున్న విశాఖ జిల్లా టీడీపి అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం.



మనసులో మాట దిన పత్రికను చదువుతున్న విఎంఆర్డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖ ఎంవిపి కాలని , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఎప్పటికప్పుడు ప్రపంచ వ్యాప్త తాజా వార్తలను పాఠకులకు అందిస్తూ తెలుగు నేలపై విరాజిల్లు తున్న మనసులో మాట దిన పత్రిక దినదిన ప్రవర్ధమానమై వెలుగొందాలని విఎంఆర్డిఎ చైర్మన్ మానం ప్రణవ్ గోపాల్, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం, విశాఖ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ ఆకాంక్షించారు. సోమవారం వారు తమ తమ కార్యాలయాల్లో మనసులో మాట దిన పత్రికను చదివి ఆనందం వ్యక్తం చేశారు. మనసులో మాట దినపత్రిక సమకాలీన రాజకీయ, ఆర్థిక, విద్యా, వ్యాపార, శాస్త్ర సాంకేతిక రంగాల వార్తలు సకాలంలో పాఠకులకు అందించడంలో అందరి కంటే ముందుండాలని వారు ఆకాంక్షించారు.

# చందనోత్సవ టికెట్స్ ఆన్లైన్ ప్రక్రియ అట్టర్ ఫ్లాప్

### టికెట్లు ఎక్కడ? బ్యాంకుల వద్ద పడిగాపులు



**విశాఖ సిటీ , ఏప్రిల్ 13 (మనసులో మాట) :** ఒక పక్క రాష్ట్ర మంత్రులు సింహాచలం చందనోత్సవం ఏర్పాట్లపై ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో చెప్పిన మాటలు ఎందుకు పనికి రాకుండా పోయాయి. ఆదిలోనే టికెట్ల కోసం ఇక్కట్లు పడుతున్నారు. ఏడాదికోమారు సింహాద్రప్పన్న నిజరూప దర్శనం చేసుకునేందుకు సుదూరాల నుంచి భక్తులు వస్తుంటారు. చందనోత్సవం రోజును స్వామిని దర్శించుకుంటే తమ కోరికలు నెరవేరతాయన్నది భక్తుల ఆశ. అలాంటిది ఈ సారి అప్పన్న భక్తులకు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. ఆన్లైన్,ఆఫ్లైన్లోనూ టిక్కెట్లు రెడీగా ఉన్నాయంటూ అధికారులు శనివారమే పూర్తి వివరాల్ని ప్రకటించారు. అయితే ఆన్లైన్లో రూ.300, రూ.1000టిక్కెట్ల కోసం ఎక్కడెక్కడో ఉన్న భక్తులు ప్రయత్నించగా అసలు సైటే ఓపెన్ కాలేదు. దీంతో మరో సారి చూద్దామంటూ తమ పనిని వాయిదా వేసుకున్నారు. అయితే సాంకేతిక కారణాల వల్ల సైట్ ఓపెన్ కావడం లేదని, త్వరలోనే అన్నీ సర్దుకుంటాయని సింహాచలం అధికారులు ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయాన్నే భక్తులు మరోసారి ప్రయత్నించగా ఓటీపీలు రావడం లేదు. దీంతో వారికి మళ్లీ నిరాశే ఎదురైంది. ఆఫ్లైన్లో సోమవారం నుంచి ఎంపిక చేసిన కేంద్రాలు, బ్యాంకుల వద్ద టిక్కెట్లు లభ్యమవుతాయని అధికారులు ప్రకటించగా భక్తులు ఆ దిశగా కూడా ప్రయత్నించారు. కానీ వారి శ్రమకు ఫలితం దక్కలేదు. బ్యాంకుల వద్ద పడిగాపులు భక్తులకు తప్పలేదు.అక్కయ్యపాలెం హైవే సమీపంలో ఉన్న యూనియన్ బ్యాంకుకు భక్తులు సోమవారం ఉదయాన్నే క్యూ కట్టారు. పరిస్థితి గమనించిన స్థానికులు కొంతమంది భక్తులకు టోకెన్లు కూడా ఇచ్చారు. బ్యాంకు సిబ్బంది కొంతమంది టిక్కెట్లు తెచ్చేందుకు కలెక్టరేట్కు వెళ్లారు. 12గంటలవుతున్నా సిబ్బంది రాలేదు. పైగా బ్యాంకు వద్ద భక్తులు వెల్లువెత్తారు. అయినా ఫలితం లేదు. సిబ్బంది కలెక్టరేట్ నుంచి తిరిగి రాకపోవడంతో భక్తుల్లో ఆగ్రహావేశాలు వెల్లువెత్తాయి. టిక్కెట్లను బ్లాక్ లో అమ్మేసుకున్నారంటూ ఆరోపించారు. బ్యాంకు సిబ్బంది మాత్రం తమకు కలెక్టరేట్ నుంచి వచ్చిన వెంటనే టిక్కెట్లను నిబంధనల ప్రకారం విక్రయిస్తామని స్పష్టం చేశారు. ఏటా ఇదే మాదిరి తంతు జరుగుతుండడంతో అటు ఆన్లైన్లోనూ, ఇటు ఆఫ్లైన్లోనూ భక్తులు మండిపడుతున్నారు.